ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

File Copy Dept. of Information and Public Relation, Hyd. A. P.

ఉదయం ★★ Regd: A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

110389

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28 00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8.00	రు. 6_20
నెలకు	రు 2-85	రు. 2-50

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 15	4-00
100 అం 12 నెలలు	,,	3_00
కంపెనీలు పెండరు కోరు నోటీసులు	,,	6 00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 2 సంచిక: 298 ★ సికిందరాబాద్, 13-8-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

'పొరుగు దేశాలతో యుద్ధానికి దిగడం ఇండియా అభిమతం కాదు'

సరిహద్దుల రక్షణకు దృఢనిశ్చయంతో సంసిద్ధంగా ఉన్నామని ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

ఆయుధబలంకన్నా జాతి ఉత్పాదనాశక్తి అత్యంత ప్రధానమని వివరణ

భారత్ సేవక్ సమాజ్ వార్షిక సభలో ప్రసంగం

న్యూఢిల్లీ ఆగస్టు 12

ఇరు పక్షాలలో ఒకరి విజయంకన్నా, ఉభయుల సర్వనాశనమే తథ్యం గనక పొరుగు దేశాలతో ప్రత్యేకించి పాకిస్థాన్‌తో యుద్ధానికి దిగడం ఇండియా అభిమతం కాదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ స్పష్టీకరించారు.

కాని సరిహద్దుల రక్షణ విషయంలో ఇండియా కృతనిశ్చయంతో ఉన్నదని ఇతరులు యుద్ధంలోకి లాగేవత్నంలో ఎదుర్కొనటానికి ఇండియాకు అత్యంత బాధునిక ఆయుధ సహితమైన రక్షణా బలాలున్నాయనీ, ఆయన హెచ్చరిక చేశారు.

భారత సేవక్ సమాజ్ 11వ వార్షికోత్సవాల సభలో మాట్లాడుతూ కాశ్మీర్‌పై పాకిస్తాన్‌ను బాళనం చేయమన్నట్లు వారి చెడు కోరుతున్నట్టు పాకిస్తాన్ అధ్యక్షుడు తనపై ఆరోపణ చేయటం దురదృష్టకరమని ప్రధాని నెహ్రూ అన్నారు.

"మన సత్సంకల్పాలను గురించి వారికి చెప్పటం ఎలా? పరస్పర విధ్వంసమే సంభవం గనుక ఎదుటి వారిని బాళనంచేయాలని ఆలోచించటం మంచిదికాదు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనే కోరిక మనకు లేదు ఒక వ్వడు వారూ మనలోవారే కదా? అని ఆయన అన్నారు.

"కాని మనభూభాగాలను పరిరక్షించుకోవాలనే దృఢ సంకల్పంతో ఉన్నామనేది సుస్పష్టం అని ఆయన అన్నారు

లడఖ్‌లో భారత భూభాగాన్ని చైనా అక్రమంగా ఆక్రమించటంవల్ల ఏర్పడిన ప్రమాదకర పరిస్థితిని వివరిస్తూ చైనా దెబ్బలింపులను భారత సేనలు విరోచితగా ఎదిరించి నిలబాయని ప్రధాని నెహ్రూ అన్నారు.

సామాన్యంగా ఊపిరి పీల్చుకొనటమే కష్టసాధ్యమైన అత్యున్నత ప్రదేశాలలో భారత సైనికులు గస్తీస్థానాలను నెలకొల్పినదని ఆయన పేర్కొన్నారు.

అరికంగా దేశాన్ని పటిష్టం చేయడంలో స్వయం కృషి పైననే ఆధారపడే తత్వాన్ని అలవర్చుకోవలసిందిగా ప్రధాని నెహ్రూ కేంద్ర ఫైనాన్సింగ్ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, సేవక సమాజ్ అధ్యక్షుడు డి. వి. శ్రీ గులాటీలాల్ నందా ప్రజలకు విజ్ఞప్తి చేశారు

పరస్పరాశ్రయతలు అధికంగా ఉత్పత్తి చేయాలని అవత్సమయాలలో ఉమ్మడి కామ ఎదుర్కొనే తిత్వాన్ని అలవర్చుకోవాలని సమస్యల పరిష్కరించుకోవాలనే దృఢ సంకల్ప ఉండాలని ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు,

వీలైనంత త్వరగా వర్గుల జీవన ప్రమాణాలను మెరుగు పరచటం అవసరమని దానికి అన్నివర్గాలవారు సహకరించవలసి ఉన్నదని ప్రధాని నెహ్రూ శ్రీ నందా అరువురు ఉద్బోధించారు

ఆహారం ఆశ్రయం వస్త్రాలు విద్యా ఆరోగ్య కనీస కార్యాలనే ఐదు ప్రాతిపదికావసరాలను వర్గులకు సమకూర్చవలసి ఉన్నది. ప్రతి వ్యక్తికి ఈ ఐదు పొందడం జన్మహక్కు. దీన్ని సాధించడానికి వర్గాలకు బద్ధ ప్రగతి ముఖ్యమార్గం. కాని ప్రభుత్వ శాఖలు మాత్రమే ఈ విస్తృతకార్యక్రమాన్ని ఒంటిగా నిర్వహించ జాలవు అని వారు వివరించారు.

ఇతరుల సాయానికి ఆపేక్షించక ప్రతి వ్యక్తియథాశక్తితో కృషిచేయాలి భౌతికంగా సాధించిన విజయాలకన్నా వ్యక్తిపై ఆధారపడే తత్వాన్ని నెలకొల్పడంలో భారత సేవకసమాజ్ కృషి గణనీయం ఇది సేవాలక్ష్యంతో ఏర్పడిన రాజకీయేతర సంస్థ

ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా ప్రజలు తమ దృక్పథాన్ని అలవాట్లను, మార్చుకోవడం అవసరం. అలా చేయని వారు ఇక్కట్లకు గురిఅవుతారనేది అనుభవైకవేద్యం అని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఈ సందర్భంలో ఆయన నిన్న నేడు రష్యా మానవులను అంతరిక్షంలోకి పంపిన విషయం ప్రస్తావించి ప్రపంచం ఎంతో వేగంతో పరిణామం చెందుతున్న దానికి తీర్మాణమని ఆయన అన్నారు.

ఈ మహత్తర పరిణామాల ప్రభావం ప్రపంచంపై ప్రత్యేకించి ఇండియాపై అనంతం. అందుచేత పురోగతికి దగ్గరి బాటఅంటూ లేదని ప్రజలు గుర్తించటం అవసరం అంతేకాక కష్టించి కృషిచేయటమే ఏకైకమార్గమని ప్రధానినెహ్రూ అన్నారు.

నేడు సమాజంలో సౌకర్యాలను భవిస్తున్న వారు సంఘానికి ఎంతో ఋణపడి ఉన్నారు. తిరిగి కొంతమట్టు చెల్లించటం విద్యుక్త ధర్మమని ఇతరులకు కష్టం కలిగే రీతిలో కొందరు సంపన్నులతో పెట్టుబడి దారి విధానపు రోజులు పోయాయని జాతులు వ్యక్తులమధ్య సహకార సమన్వయతలో కొన్ని నిర్మించవలసిన సమయం వచ్చిందనీ ప్రధాని నెహ్రూ అన్నారు.

సంఘ వ్యతిరేక శక్తులవల్ల అప్రమత్తంగా మెలగాలని శ్రీ నందా ఉద్బోధించారు. ప్రభుత్వ శాసనాలు మాత్రమే అశక్తులను నిరోధించజాలవని ఆయనఅన్నారు. ఈ సందర్భంలోనే

(మిగతా 4వ పేజీలో)

నగర కార్పొరేషన్ ఆర్థిక స్తోమత

మెరుగుపరచేందుకు ప్రాంతీయ సంఘం సూచనలు

హైదరాబాదు ఆగస్టు 12

హైదరాబాదు ఆర్థిక స్తోమతకు మెరుగుపరుచుటలోపటానికి ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం పెక్కు సూచనలను చేసింది.

ప్రాంతీయ సంఘం సూచనలను రాష్ట్ర ప్రభుత్వం నగర కార్పొరేషన్‌కు తెలియజేసింది.

ఈ సూచనలపై గైకొనవలసిన చర్యలను నిర్ణయించే నిమిత్తం వాటిని కమీషన్ కార్పొరేషన్ సమావేశానికి నివేదిస్తారని తెలుస్తున్నది.

వాడిజ్యం ఆస్తులు వృత్తులు తైసెస్ వంటి పాలుగురాలలో కార్పొరేషన్ వస్తులపిధి చేతవాళంతున్నది వీటికి తోడు కార్పొరేషన్ ఆస్తులపై లభించే అప్పులు రాష్ట్రకేంద్రప్రభుత్వాల నుంచి లభించే గ్రాంటులు ఆదాయ మార్గాలు.

పైన పేర్కొన్న రకాలలో పన్నుల ద్వారాలభించే ఆదాయం పేంపుదలకుగల అవకాశాలను పరిశీలించ వలసిందిగా కార్పొరేషన్‌కు సూచించడం జరిగింది.

విస్తృతకార్యక్రమాలకై రుణాలు పెంచేందుకు గల అవకాశాలను పరిశీలించాలని మరో సూచన. (ఎ.ఎన్.ఎస్).

హైదరాబాదు ఆగస్టు 12

అనివార్య కారణాలవల్ల ఈ నెల 16 వ జరగవలసి ఉన్న వి కలాంగుల ఉద్యోగసాధన కేంద్రస్థాపన వాయిదా వడినట్టు రాష్ట్రప్రభుత్వం నేడు ప్రకటించింది. (ఎ.ఎన్.ఎస్.

సంఘ శ్రేయస్సే న్యాయశాస్త్రానికి ఏకైక లక్ష్యం

ఢిల్లీ మహాసభలో కేంద్రమంత్రి శ్రీ సేన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ. ఆగస్టు 12

చట్టం ఉద్దేశం సాంఘిక ప్రయోజనాల్ని సంరక్షించడమేనని ప్రజల సాంఘిక ప్రయోజనాల్ని సంరక్షించడం కృతకృత్యతను సాధించలేని చట్టం కేవలం ప్రజాదమన చట్టమే అవుతుందని న్యాయశాస్త్ర రంగంలో అడుగుపెట్టే ప్రతి వ్యక్తీ ఈవిషయాన్ని గుర్తించాలని కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ మంత్రి శ్రీ ఏ.కే సేన్ నేడు అఖిల భారత న్యాయశాస్త్ర మహాసభలో అభిభాషించారు.

న్యాయమూర్తులు రాష్ట్రాలన్యాయ శాఖ మంత్రులు న్యాయవాదులు న్యాయనిర్వాహకులు న్యాయశాస్త్ర అధ్యాపకులుఇంకా తదితరులు పాలొన్న ఈ న్యాయశాస్త్ర తృతీయ మహాసభను భారత అటార్నీ జనరల్ శ్రీ యం.సి. సెతల్వాడ్ ప్రారంభించారు.

ఒక పార్లమెంటుకు మాత్రమే బాధ్యత వహించగల ఒక స్వతంత్ర న్యాయవ్యవస్థ ఏర్పాటు సాధ్యతను గురించి ఆలోచించాలని. ప్రభుత్వ శాఖలు పరిపాలనా వ్యవస్థను వాటి నిర్వహణార్థం చేయబడిన నిబంధనల పనుపరించి నడుస్తున్నది లేదని గమనించడం ఈ స్వతంత్ర న్యాయవ్యవస్థకు విధిగాఉండాలని శ్రీ సెతల్వాడ్ తమ ప్రారంభోపన్యాసంలో సూచించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:-

"మన చట్టాల సంఖ్య వందలరెట్లు పెరిగిపోయింది అలాగే మన ప్రభుత్వ శాఖలుకూడాను. అడుగడుగునా పౌరులకి వాటితో సంబంధాలుగుతున్నది. అతనిపైన వాటి ప్రభావం పడుతున్నది వాటిట్టి ఈ పరిపాలనా శాఖలు రూపొందిస్తున్న చట్టాలు నిబంధనలు. ఉప నిబంధనలు పౌరహక్కులకు విఘాతం కలిగించకుండా చూడటానికి ప్రభావశీలమైన స్వతంత్ర న్యాయవ్యవస్థ ఎర్పడటం అత్యవసరం."

ఈ మహాసభ ఇండియన్ లా ఇన్స్టిట్యూట్ బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంక్రింద జరుగుతున్నది.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కూడావున్న శ్రీ సెతల్వాడ్ ఆరోజు కారోజు రాష్ట్రప్రభుత్వాలు చటాలు చేసి కోర్టు ఫీజు హెచ్చించుతూవుండడాన్ని విమర్శించారు కోర్టు ఫీజు హెచ్చింపు సంక్షేమ రాజ్యంమూల సూత్రాలకి విరుద్ధమని ఆయనఅన్నారు కోర్టుఫీజుల హెచ్చించడంజనబాహుళ్యానికి న్యాయశాఖాటాలను మూసివేయడమే అవుతుందని శ్రీ సెతల్వాడ్ అన్నారు. కాబట్టి చట్టాలు చెల్లించుకోవాలని వారికొన్ని మినహాయింపులు కూడా ఉండడం అత్యవసరమని ఆయన సూచించారు. [పి.టి.ఐ.]

మానవ అంతరిక్షయానాల సంగ్రహ చరిత్ర

న్యూయార్క్. ఆగస్టు 12

మానవుల రోదసియానంలో రష్యా అమెరికాలు నేటివరకు సాధించిన విజయాల చరిత్ర సంగ్రహం.

1961 ఏప్రిల్ 12 తొలి సోవియట్ రోదసియాత్రికుడు మేజర్ యూరి గగారిన్ వోస్టాక్-1 రోదసి నౌకలో 1 గంట 48 నిమిషాలలో ఒకసారి భూప్రదక్షిణ చేసి తిరిగి భూమిమీదికి చేరుకొన్నారు వోస్టాక్ 1 బరువు 10 460 పౌనులు. వేగం గంటకు 17 400 మైళ్ళు 1961 ఆగస్టు 6 రెండవసోవియట్ రోదసి యాత్రికుడు హెర్మన్ టిటోవ్ వోస్టాక్-2 లో 17 సార్లు భూప్రదక్షిణాలు చేసి 4 25 000 మైళ్ళు పయనించి భూమికి తిరిగి వచ్చారు. 110 నుంచి 187 మైళ్ళ ఎత్తున 10 460 పౌన్లు బరువుగల రెండవ వోస్టాక్ - 2 గంటకు 17560 మైళ్ళ వేగంతో

1962 ఫిబ్రవరి 20: అమెరికన్ రోదసి యాత్రికుడు లెఫ్టినెంట్ కర్నల్ జాన్ హెచ్. గ్లెన్ [జూనియర్] ఫ్రెండ్ షిప్ 7 రోదసి నౌకలో ముమ్మారు భూమిచుట్టు వచ్చాడు మొత్తం మీద ఆయన 81 వేల మైళ్ళు 100 నుంచి 132 మైళ్ళ ఎత్తున 7 గంటలకు 17500 మైళ్ళ వేగంతో పయనించాడు. ఈ రోదసి నౌక బరువు 14.266 పౌన్లు.

1962 మే 24 అమెరికన్ నౌకాదళ లెఫ్టినెంట్ కమాండర్ మాల్కమ్ స్కాట్ కార్పెంటర్ ఆరోరా-7 రోదసి నౌకలో 81 550 మైళ్ళు పయనించి ముమ్మారు భూప్రదక్షణాలు చేసి తిరిగి వచ్చారు 99 నుంచి 64 మైళ్ళ ఎత్తున 4200పౌన్లు గల ఆ రోదసి నౌక గంటకు 17 532 మైళ్ళ వేగంతో పయనించింది.

1962 ఆగస్టు 11; ఆండ్రియన్ నికోలయేవ్ అనే రోదసి యాత్రికునితో వోస్టాక్-3 రోదసి నౌకను రష్యా ప్రయోగించింది. అయినప్పటికి 18 సార్లు భూమిని చుట్టి పూర్వపు రికార్డులను అధిగమించారు. అయినప్పటికి 5 39 వేల మైళ్ళు 111 నుంచి 148 మైళ్ళ ఎత్తున పయనిస్తున్నారు

1962 ఆగస్టు 12; ఆండ్రియేన్ రోదసియానం ఆరంభించి 24 గంటలు గడవకముందే రష్యా పావెల్ రోమనోవిచ్ అనే రెండవ రోదసి యాత్రికునితో వోస్టాక్ -4ను ప్రయోగించింది అయినప్పటికి రెండుసార్లు భూప్రదక్షిణాలు పూర్తి చేసారు. 112 నుంచి 167 మైళ్ళ ఎత్తున 88 నిముషాలలోసారి చొప్పున ఆయన భూమిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు.

వోస్టాక్ -3, వోస్టాక్ -4 రోదసి నౌకలలో రష్యన్ రోదసి యాత్రికులు ఇద్దరు ప్రస్తుతం అంతరిక్షంలో విహరిస్తున్నారు. (ఎ.పి.)

విశ్వశాంతి సాధనకు ప్రపంచ న్యాయవాదుల మహాసభ

వచ్చే మార్చిలో జరుగవచ్చునని డాక్టరు సి. బి అగర్వాల ప్రకటన

అలహాబాదు ఆగస్టు 12

ప్రపంచానికంతా వర్తించే ఒక న్యాయసూత్రం ద్వారా విశ్వశాంతిని సాధించేనిమిత్తం ప్రపంచంలోని న్యాయవాదులతో ఒక అనధికార మహాసభను ఏర్పాటు చేయటానికి భారత బార్ అసోసియేషన్ యత్నిస్తున్నదని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టరు సి. బి. అగర్వాలా నేడు ఇక్కడ వెల్లడి చేశారు.

అఖిలభారత న్యాయవాద మహాసభకు వార్షిక నివేదికను సమర్పిస్తూ ఆయన పై విషయాన్ని తెలియజేశారు.

పెకింగ్, ఫార్మోజాల మధ్య రహస్య వప్పందం?

హాంగ్ కాంగ్, ఆగస్టు 12

సర్వ ప్రతిపత్తి ప్రాంతంగా ఫార్మోజాను రూపొందిస్తూ కమ్యూనిస్టు జాతీయ చైనాలమధ్య రహస్యవప్పందం కుదిరినదనే వార్తలవల్ల ఇక్కడి పరిశీలకులు చేసిన సందేహాలను తీవ్రంగా వ్యక్తం చేశారు.

"ఏదైనా సంభవమే మోగాని ఇది మాత్రం దాదాపు అసంభవమే" అని చైనా వ్యవహారాలు తుణ్ణంగా తెలిసిన నిపుణుడు అన్నారు.

ఈ విధమైన వప్పందం కుదుర్చుకొనడానికి గతంలో కమ్యూనిస్టు చైనా సుముఖత వెల్లడించి నప్పటికి ఫార్మోజా మాత్రం ఎటువంటి ఆసక్తి చూపలేదు.

రోదసీ పథంలో మరో రష్యన్ వోస్టాక్ ప్రయోగం

నాల్గవ వోస్టాక్ ప్రయోగం

నికొలయేవ్ తోపాటు పావెల్ భూప్రదక్షిణం

మాస్కో. ఆగస్టు 11

తృతీయ రోదసీ యాత్రికుని అంతరిక్షంలోకి పంపిన 24 గంటలలోగానే రష్యా నేడు నాలుగవ యాత్రికునితో వోస్టాక్ 4ను విజయవంతంగా విశ్వాంతరాళంలోకి ప్రయోగించింది

అంతేకాక నిన్నటినుంచి భూప్రదక్షిణాలు చేస్తున్న మేజర్ ఆండ్రియన్ నేడు తన మిత్రుడు లెఫ్టినెంట్ కర్నల్ పావెల్ రోమనోవిచ్ హావువిచ్‌ను తోడు పనున్న రజత కాంతులను వెదజల్లుతున్న వోస్టాక్ 4ను తన రోదసి నౌకాదళం కిటికీలోనుంచి తిలకించాడు

32 సంవత్సరాల ప్రాయంలో ఉన్న పావెల్ తొలి రోదసియాత్ర గాయకుడు పావెల్ రోమనోవిచ్ నిన్న రోదసి యానంఅలంకించి ఎనిమిదో అయిన రెండవ అయ్యంగా 1929 అక్టోబర్ లో జన్మించారు.

చరిత్రలో ప్రథమ పర్యాయంగా ఇరువురు మానవులు రోదసిలో సమీకృచ్చటంచుకొనే అవకాశం కలిగింది.

నిన్నటినుంచి భూప్రదక్షిణాలు చేస్తున్న మేజర్ ఆండ్రియన్ 4 59 000 మైళ్లు పయనించటంతో హెర్మన్ టిటోవ్‌తో సహా అంతరిక్ష యాత్రాధికృత విషయంలో అధిగమించాడు

అపూర్వ రోదసి యాత్రికద్వయం గంటకు 18000 వేల మైళ్ళ వేగంతో భూప్రదక్షణాలు చేస్తూ సంయుక్తంగా రోదసి రహస్యాలను భేదిస్తున్నట్టు టాస్ వార్తా సంస్థ అభివర్ణించింది

నేడు మరో ప్రయోగం సంభవం

నిన్న నేడు మానవులను విజయవంతంగా రోదసిలోనికి పంపిన రష్యా నేడు మరొకరిని అంతరిక్షంలోకి పంపి యావత్ప్రపంచాన్ని విస్మయచకితం చేయటం సంభవమని ఇక్కడ ఉహాగానాలు వినవస్తున్నాయి.

చంద్రమండల యాత్రకి వినియోగపడే రోదసి వేదికా నిర్మాణంలో నిన్న నేడు జరిగిన రేపు బహుశా జరగనున్న ప్రయోగాలు ఒక ముఖ్య భాగమని అధికార ప్రకటనలు మినహా మరో విధంగా వార్తా సేకరణ అసాధ్యమైన ఈ దేశంలో పరిశీలకులు వ్యాఖ్యానించారు

వోస్టాక్ కార్యక్రమం దాదాపు ఎనిమిదేళ్ళుగా సాగుతూ మూడు వారు అరవీ సహాయకులు ప్రయోగాలకు మరో సంకేతంతో పేర్కొనడం సంభవమని పరిశీలకులు పరిశీలకులు భావిస్తున్నారు.

వివిధ ప్రయోగాలకు విమానయాత్రికులు పంపి సంకేతాలద్వారా అంతరిక్షంలోనే రేడియో ద్వారా వివిధ రోదసి నౌకల మధ్య సంభాషణ ధారాలేర్పడడమనే సమస్య నేడు పరిష్కారం కావటం సంభవమని సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్త కాన్‌స్టాన్‌టిన్ ఫాలటోవ్ అన్నట్టు టాస్ వార్తనిచ్చింది.

కొన్నిరోజులపాటు రోదసి విహారం

నేడు రోదసియాత్రి ఇరువురున్న సోవియట్ మానవులిరువురుకొన్నిరోజుల పాటు అంతరిక్షంలోనే గడపవన్నట్టుగా మాస్కో అధికార ధృవీకరణ తనకు అందినట్టు బ్రిటన్‌లోని రోరెల్ బ్యాంక్ అబ్జర్వేటరీ డైరెక్టర్ బెర్నార్డ్ లోవెల్ వెల్లడించారు.

మూడు నాలుగేండలో చంద్రమండల యానం

నిన్న నేటి ప్రయోగాల దృష్ట్యా మూడు నాలుగేండ లోగానే రష్యా చంద్రమండలానికి మానవులను పంపే యత్నంలో ఉన్నట్టు తెలివినదని బ్రిటన్ అంతర్గ్రహయాత్రా వ్యవహారాల సంస్థ ప్రముఖసభ్యుడు కెన్నెత్ గాట్లాండ్ నేడు వ్యాఖ్యానించారు

భూప్రదక్షిణాలు చేస్తునే మేజర్ నికొలయేవ్ వోస్టాక్-4 మరు తన రోదసి నౌకకిటికీలోనుంచి తిలకించినట్టు టాస్ పేర్కొన్నది.

రోదసీలో మానవుల ఇషాగోష్ఠి

వోస్టాక్ 4 కక్షలో ప్రవేశించిన వెంటనే నేడుస్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11-2 గంటలకు మేజర్ నికోలి

(మిగతా 4వ పేజీలో)

దేవయ్యా...

"అధిష్ఠాన వరం అదేశించినట్టు మీవ పాదయాత్ర అనేక విధాల ఉపకరిస్తుంది"

వర్షపోరాటానికి సోషలిస్టు వ్యవస్థే పరిష్కార మార్గం

ప్రాగాటూల్స్ పనివారిసభలో శ్రీ డాంగే ప్రసంగం

హైదరాబాదు. ఆగస్టు 12

నేడు దేశంలో కార్మికులకు పెట్టుబడి దారులకు పోరాటం జరుగుతున్నదనీ, సుదూర భవిష్యత్తులో ఇది అంతమయ్యే అవకాశం లేదనీ ఎ ఐ టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే నేడిక్కడ అన్నారు.

ప్రాగాటూల్స్ పనివారి సంఘం సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ రెడ్ యూనియన్ సోషలిస్ట్ కాదనీ కార్మికులు తమ యజమానులతో సాగించే పోరాటంలో ఒక ఆయుధమని శ్రీ డాంగే అన్నారు. యజమానులు లేకపోతే యాజమాన్యం ఎంత మంచిదైనప్పటికీ రెడ్ యూనియన్ అవ్యావశ్యకమని ఆయన అన్నారు

కార్మికులు యజమానులమధ్య సామరస్యపూరిత సంబంధాలున్నప్పటికీ తమ కోరికలకు తగిన ప్రతిఫలం కావాలని కార్మికులు, అధికంగా ముట్టజెప్పాలని యజమానులు ప్రయత్నిస్తునే ఉంటారు. పెట్టుబడిదారులకు కార్మికులకు మధ్య పోరాటం సోషలిస్టువ్యవస్థ స్థాపనతోనే సమాప్తం కాగలదని శ్రీ డాంగే అన్నారు.

గత 10 సంవత్సరాలలో కార్మికులకు వేతనాల రూపలోముట్టే ప్రతిఫలం నిజమైన విలువ ఎంతగానో పడిపోయిందనీ మరోవైపున వారి ఉత్పాదకాశక్తి ఇనుమడించిందనీ అందుచేత దీనికి అనుగుణంగా వారి వేతనాలు పెంగటం అవసరమని శ్రీ డాంగే అన్నారు.

కార్మికశక్తి ప్రాధాన్యతను పేర్కొంటూ, పెట్టుబడిదారీ విధానం లేకపోయినా ప్రపంచం యథావిధిగా కొనసాగ గలదు కాని కార్మికులు లేనిదే మనజాలదని ఆయన అన్నారు.

"మనంలేనిదే ప్రపంచం కొనసాగదు కాని వారులేకపోవటమే శ్రేయస్కరం అదే సోషలిస్టు వ్యవస్థ" అన్నారు డాంగే

ప్రాగా యాజమాన్యానికి కార్మికులకు మధ్య కుదిరిన ఒప్పందానికి హర్షాన్ని తెలుపుతూ దాన్ని అమలు జరపటానికి బలవత్తరమైన కార్మిక సంఘం అవసరమని ఆయన అన్నారు

ఆంధ్రప్రదేశ్ రెడ్ యూనియన్ కాంగ్రెస్ వాయిదా శ్రీ యస్ సత్యనారాయణ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఏ టి ఐ.

రానున్న ఎన్నికలకు ఈ ఏడే సన్నాహాలు ప్రారంభం

క్రితంసారి ఓడిపోయిన స్థానాలలో పార్టీ అభ్యర్థుల జాబితా

వచ్చే జూన్‌లోగా సిద్ధపరచాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 12

గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి చెందిన లోక్‌సభ, అసెంబ్లీ నియోజక వర్గాలలో వచ్చేసాధారణ ఎన్నికలకు పోటీ చేయవలసిన అభ్యర్థులను నిర్ణయించే కార్యక్రమం 1963 జూన్ నెలకల్లా పూర్తికావాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీనేడు ఇక్కడ నిశ్చయించింది.

వచ్చేమార్చినెలాఖరులోగా పి.సి.సి. కమిటీలు అభ్యర్థులను సిఫార్సు చేయాలనికూడా నిర్ణయించింది

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ వచ్చే సమావేశం నవంబరు 8 9 10 11 తేదీలలో ఢిల్లీలో జరపాలని కూడా వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. ఎ. ఐ. సి. సి. పరిశీలించే ముఖ్యమైన అంశాలలో దేశంలోని ఆర్థిక పరిస్థితి కూడా ఉంటుంది.

మొదటి రెండు ప్రణాళికా ఫలితాలను దృష్టి నిడుకొని జాతీయ ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తున్న ఆర్థిక స్థితిగతుల కాంగ్రెస్ సంఘాన్ని ప్రత్యేక నివేదికను రూపొందించ వలసినదిగా కోరడం జరిగింది. ఈ నివేదికలు ఎ. ఐ. సి. సి సమావేశంలో పరిశీలిస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, కాంగ్రెసు మాజీజనరల్ సెక్రటరి శ్రీ సాదిక్ ఆలీ లోక్‌సభలోని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు శ్రీ హెచ్. కె. మహతాబ్, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్, ప్రణాళికామంత్రి శ్రీ జి ఎల్. నందా లోక్‌సభ సభ్యుడు శ్రీ యు. యస్. ధేబర్ ఉక్కు భారి పరిశ్రమలు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

ప్రధాని నెహ్రూ నివాసంలో నేటి ఉదయం సమావేశమైన వర్కింగ్ కమిటి చర్చ నియాంశాల నన్నిటిని పరిశీలించింది. ఈ పరిశీలన కార్యక్రమం పూర్తి అయిన అనంతరం వర్కింగ్ కమిటి సమావేశం వాయిదా పడింది.

ప్రజల ఆదాయంలోఉన్న వ్యత్యాసంపై కూడా ఎ ఐ. సి. సి పరిశీలించవచ్చు.

మొదటి రెండు ప్రణాళికలవల్ల కూడా ఈ వ్యత్యాసం తగ్గలేదని

(మిగతా 8వ పేజీలో)

తూర్పు పాకిస్తాన్‌లో ఆచార్యభావే పర్యటన

—:(o):—

వచ్చేనెలలో కార్యక్రమం ఏర్పాటు కాగల సూచన

కలకత్తా, ఆగస్టు 12

సర్వోదయ నాయకులు శ్రీ ఆచార్య వినోభాభావే పెప్పైదరు ప్రాంతంలో అస్సాంనుండి పశ్చిమ బెంగాల్‌కు వచ్చేటప్పుడు రెండు వారాలపాటు తూర్పు పాకిస్తాన్‌లో గడప గలరని సర్వోదయ వార్తా సంస్థ నిన్న విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉన్నది.

శాంతి ఆయన పాకిస్తాన్ పర్యటనను గురించిన తుది కార్యక్రమాన్ని యింత వరకు తయారు చేయలేదని కూడా ఆ ప్రకటనలో ఉంది.

ఇప్పటి నిర్ణీత కార్యక్రమంప్రకారం పాకిస్తాన్‌లోని రంగపూర్ నుండి పెప్పైదరు కన్న తేదీన కూచ్ బిహార్ జిల్లా బక్సీర్‌హాట్ గుండా పశ్చిమ బెంగాల్‌లోకి ప్రవేశించి నప్పుడు శ్రీ భావేకు ముఖ్యమంత్రి శ్రీ పి. పి. పేన్ స్వాగతమిస్తారని అస్సాంనుండి పాకిస్తాన్ గూండా పశ్చిమ బెంగాల్‌కు శ్రీ భావే పాదయాత్రి తుది కార్యక్రమాన్ని రాష్ట్ర భూదాన్ నాయకుడు శ్రీ రారుచంద్రి ఖండారీ యింకా చాలామంది సర్వోదయ నాయకులు పరిశీలిస్తున్నారు.

[పి. టి. ఐ]

పంచాంగం

సోమవారం

13-8-1962

శ్రీ శుభకృతు సంవత్సర శ్రావణ శుద్ధ ద్వాదశి ఉదయం 9-16 వరకు. పూర్వాషాఢ రాత్రి 7-42 వరకు. శేషవర్జ్యం 7-22 వరకు. పునః వర్జ్యం రాత్రి 8-12 మొదలు 4-42 వరకు త్రియోదశి తిథి.

వ్యాపారస్థులకు:— బెండి బంగారాలు తేజి ప్రతి నూలు నిలకడ మానె దినములు మంది. మిర్చి తేజి ధాన్యాలు అవరాలు చురుకుగా ఉండును.

రైతులకు — మరణయోగ ముండుటచే నూతన ప్రారంభములకు మంచిది కాదు.

మంచి చెడలు:— వివాహాలకు గృహ మార్పులకు. శుభకార్య నిర్ణయాలకు డబ్బు లావాదేవీలకు వృత్తి వ్యాపారాల వృద్ధికి గవర్నమెంటుకు సంబంధించిన పనులకు మంచిదికాదు. మధ్యాహ్నం పై విషయాలకు కొద్ది అనుకూలతగా ఉండును.

అదృష్ట సంఖ్యలు:— 1-6-2

సోవియట్ వృక్ష ప్రదర్శనంలో భారతదేశపు మొక్కలు

లెనిన్‌గ్రాడ్, ఆగస్టు 12

లెనిన్‌గ్రాడ్ వృక్షవిజ్ఞాన సదనంలో భారతదేశానికి చెందిన 200 రకాల వృక్షాలు మొక్కలు తెప్పాయి. సోవియట్ భారత వృక్ష విజ్ఞాన సంశోధనా దళం యీ విత్తనాలను భారతదేశపు వివిధ ప్రాంతాలనుండి సేకరించింది. ఈ సంశోధనాదళం ఒక పర్యటకుడుగా ఉండిన సంలాయ్ ఎ. వోరోన్ డి. ఎస్. ఎ. టాస్ విలేఖరితో మాట్లాడుతూ భారతదేశపు మొక్కలో సోవియట్ దేశంలోని అన్ని వృక్ష విజ్ఞాన వనాలలోనూ పెంచబడుతాయని తెలియజేశారు. సోవియట్ వృక్షవిజ్ఞాన శాస్త్రజ్ఞులు అనేక పరిశోధనలను జరుపటానికి యీ మొక్కలు ఉపయోగపడుతాయని కూడా ఆయన చెప్పారు.

యు. పి.లో పన్నుల వ్యతిరేక ప్రదర్శనలు

—*—

పెప్టెంబరు 10న జరపడానికి ప్రతిపక్షాల నిర్ణయం

లక్నో, ఆగస్టు 12

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కొత్త పన్నుల విధానంపట్ల నిరసన సూచనగా అన్ని పార్టీలు రేపు పెప్టెంబరు నెల 10వ తేదీన అసెంబ్లీ భవనంముందు ప్రదర్శనలు జరపడానికి నిశ్చయించినట్టు రాష్ట్ర అసెంబ్లీలోని కమ్యూనిస్టు పార్టీ సోషలిస్టు పార్టీ నాయకులు విడివిడిగా పత్రికా ప్రకటనలు చేశారు.

శ్రీ తెండాసింగ్ [పి. యస్. పి] శ్రీ జడ్. ఎ. హుస్మద్ [కమ్యూ]లు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలు జరిపే విషయంపై జరుగుతున్న చర్చలు ఫలోన్ముఖంగా ఉన్నాయనీ, పన్నుల వ్యతిరేక ప్రదర్శనలు శాంతియుత పద్ధతులలో సత్యాగ్రహోద్యమంగానో లేక శాసనోల్లంఘనంగానో మారవచ్చునని చెప్పారు.

తమపార్టీ కొన్ని షరతులపై యితర పార్టీలతోపాటు ఈ ప్రదర్శనలలో పాల్గొనటానికి నిర్ణయించిందని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు అన్నారు.

పరిశ్రమల జాతీయ కరణం ప్రజా శిక్షలను వ్యతిరేకించే జనసంఘ స్వతంత్ర పార్టీలలో కలవడానికి మాపార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు.

జిల్లా స్థాయిలో పన్నుల వ్యతిరేక ప్రదర్శనలను పెప్టెంబరు 8న జరపాలిందని పర్యుత్సాలర్లను సంప్రదించకూడా జరిగిందని అన్నారు. [పి. టి. ఐ]

తుపాకి పేలి స్త్రీకి గాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 12

పికిందరాబాదు మహాత్మాగాంధీ రోడులో ఉన్న ఒక ఆయుధాల దుకాణంలోతుపాకినిళ్ళు జరపస్తుండగా ప్రమాదవశాత్తు పేలి ఒక స్త్రీ గాయపడింది.

గురుపారంవాడు ఒక వ్యక్తి తన తుపాకిని మరమ్మత్తు చేయించేనిమిత్తం ఈ దుకాణానికి తెచ్చారు. దుకాణంలో మహమ్మద్ ఉస్మాన్ అనే ఉద్యోగి ఈ తుపాకిని పరీక్ష చేస్తూండగా ట్రిగ్గర్ మీ ప్రమాదవశాత్తు కొక్కగా అదిపేలి రవ్వలు పాపు దెదురుగా కాలి కాటమీదపోతున్న శ్రీమతి పసుమతి కె. కన్నాలీలనే ఆమె మోకాలికి తగిలి గాయమయింది. ఆమెను వెంటనే గాంధీ ఆస్పత్రికి తీసుకు వెళ్ళారు; అని పోలీసులు తెలియజేశారు.

నిర్లక్ష్యంగానూ తొందరపాటుగాను వ్యవహరించి ఒక వ్యక్తికి ప్రాణాపాయకరమైన గాయాలు కల్గించిన నేరంపై పోలీసులు ఒక కేసును రిజిస్టరుచేశారు.

ఆ రోజు రాత్రి పోలీసులు తోటా రవ్వ మీ స్వాధీనం చేసుకున్నారు. ఉస్మాన్‌ను అరెస్టు చేసి తరువాత జామీను పై విడుదల చేశారు. పికిందరాబాదు డివిజన్ అసిస్టెంటు పోలీసు కమీషనర్ పర్యవేక్షణ క్రింద మహాంకాళి పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

పత్తివ్యవసాయదారుల అంతర్జాతీయ గోష్ఠి

మాస్కో, ఆగస్టు 12

వత్తి ఉత్పత్తిదారుల అంతర్జాతీయ గోష్ఠి ఒకటి తాష్కెంట్‌లో జరిగింది. పైతీరియా ఐక్య అరబ్ రిపబ్లిక్, సుడాన్ సోవియట్ దేశం ఇతోపియాల పరిశీలనులు యీగోష్ఠిలో పాల్గొన్నారు. సోవియట్ దేశం యొక్క అతి పెద్ద పరిశోధనాలయాల్లో ఒక దానిలో యీ గోష్ఠి జరిగింది.

36 సంవత్సరాలుగా వత్తి పెద్ద చేయబడుతున్న పొలాలను గోష్ఠిలో పాల్గొంటున్న ప్రతినిధులు సందర్శించారు. ఈ పొలాలలో ఒక్కొక్క పాక్టరీకు 20 - 35 సెంట్లన్నీ పత్తి తీయబడుతున్నది.

ఢిల్లీ నగరం అభివృద్ధికి సమగ్ర పథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

1961-81 సంవత్సరాలమధ్య ఢిల్లీ సమగ్రాభివృద్ధి ప్రణాళికకు వివిధవద్దుల క్రింద పెట్టుబడి వ్యయం దాదాపు రూ. 782 కోటు అవుతుందని అంచనా వేయబడిందని పార్లమెంటు ఇళ్ళ నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయం దాదాపు రూ 448 కోట్లు. పై మొత్తంలో చెరలేదని కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ రాజ్యసభలో శ్రీ బి ఎమ్ జోర్డియా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు

సమగ్ర ప్రణాళిక అమలుకు నిర్వహించవలసిన అన్ని కార్యక్రమాలను పంచవర్ష ప్రణాళికలలోని అమోదపథకాలలో చేరివున్నాయనీ. ఆమోదికమైన పద్ధతి ప్రకారం, బాటి నిర్వహణకు అప్పులూ, గ్రాంటులూ మంజూరు చేయబడతాయనీ యీరాజధానిలో అప్పులు గ్రాంటుల వివరాలను చెప్పడం సాధ్యం కాదని కూడ ఆమె అన్నారు.

ఢిల్లీ సమగ్ర ప్రణాళికను ప్రభుత్వం యీ యేడాది జూన్ నెలలో తుది సారిగా పరిశీలించింది. కొన్ని సవరణలతో ఆమోదం జూలై 10 వ తేదీన తెలియ చేయబడింది.

రాజధాని ప్రాంతాన్నంతనూ ఒక సమగ్రమైన యూనిట్‌గా అభివృద్ధి చేయాలని అక్కడ జన సాంద్రతను తగించేందుకు చుట్టుప్రక్కల పట్టణాలను అభివృద్ధి చేయాలని ఢిల్లీ సమగ్ర ప్రణాళిక మాచిసోందని శ్రీ కృష్ణ చంద్ర అడిగిన మరో ప్రశ్నకు మంత్రి తన సమాధానం చెప్పారు. ఢిల్లీనగర పాలనాన్ని దాంతో సంబంధమైన ఆర్థిక సాంఘిక సాంస్కృతిక సంబంధాలు గల ఆరు పట్టణాలను క్రమబద్ధంగా అభివృద్ధి చేయాలని ఉద్దేశం.

జాతీయ రాజధాని ప్రాంతంలో ఢిల్లీ కేంద్రపాలితప్రాంతమూ ప్రక్కనే ఉన్న ఎనిమిది జిల్లాలూ శాలూ. మీరట్ సహారన్‌పూర్ బులంద్‌షహర్ అనే మరో మూడు జిల్లాలూ కాలూ చేరి ఉన్నాయి జిల్లాలు కాలూ పరిధులుమకూడా లెక్కలోకి తీసుకుంటే దీని మొత్తం విస్తీర్ణం దాదాపు 4600చ మైళ్ళు అందులో పంజాబులోని సోన్‌పేట్ పాణిపట్ రోహతక్ గుర్గాన్ మీరట్ హసూర్ బులంద్‌షహర్ ఖుర్జా పట్టణాలు కూడా చేరివున్నాయి.

ఢిల్లీ మెట్రోపాలిటన్ ప్రాంతం విస్తీర్ణం దాదాపు 80 చదరపు మైళ్ళు ఇందులో ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతము చుట్టుప్రక్కల పట్టణాలూ అంటే ఉత్తర ప్రదేశ్ లోనిమీరాబాదీ లోనీ పంజాబులోని ఫరీదాబాద్ వల్లభగఢ్ బహదూర్ గుర్గాంటన్ ఢిల్లీ ప్రాంతంలోని చేరివున్నాయి

ఆదనపు అధికార భాషగా ఆంగ్లం

—:(o):—

రాజ్యాంగబద్ధంచేయడాన్ని ప్రతిఘటించాలని దేశీయభాషల మహాసభ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

దేశంలో రాజ్యాంగ బద్ధంగా అదనపు అధికార భాషగా ఆంగ్లాన్ని రేయాలన్న రాజ్యాంగ సవరణను ప్రజలందరు వ్యతిరేకించాలని నిన్న ఇక్కడ ప్రారంభమైన దేశీయ భాషల మహా సభలో పలువురు ఉపన్యాసకులు ప్రజలందరికి ఒక విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి శ్రీ మామ వారేర్కర్ అధ్యక్షత వహించారు. అన్ని రాష్ట్రాల నుండి దాదాపు 200 మంది ప్రతినిధులు దీనికి హాజరయినారు ఆంగ్ల భాషను దేశంలో రెండవ అధికార భాషగా నిరవధిక కాలంపాటు గుర్తించడం ఒక విప్లవ పెట్టాలని నిశ్చయించినట్లు ఈ మధ్యనే పార్లమెంటులో హోంమంత్రి శ్రీ నందా చేసిన ప్రకటనకు కాము చాలా విచారిస్తున్నట్లు శ్రీ వారేర్కర్ అన్నారు.

1963 లోగా ఆంగ్ల భాషకు పూర్తిగా స్వస్తి చెప్పాలన్న పూర్వ నిర్ణయానికే ప్రజలంతా గట్టిగా నిలబడాలనీ ఈ సమస్యపై రాజీకి అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన అన్నారు

ఆంగ్ల భాష యొక్కని చిత్రప్రభావం మనుడి దేశ పరిపాలనా వ్యవహారాలు పటిష్టమయ్యే దేశభాషలు అభివృద్ధి చెందగలవని ఆయన అన్నారు.

[పి. టి. ఐ.]

ఆజాద్ కాశ్మీర్‌లో కొత్త రాజకీయ పార్టీ స్థాపన

ఏర్పాటు చేయడానికి కుర్షీద్ అనుచరుల నిర్ణయం

రావల్ పిండి, ఆగస్టు 12

ఆజాద్ కాశ్మీర్ లోని రాజకీయ కార్యకర్తలు నాయకుడు శ్రీ కుర్షీద్ అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమై ప్రాంతంలో ఒకకొత్త పార్టీని స్థాపించడానికి నిర్ణయించారు.

ఈ కొత్తగా స్థాపించబోయే పార్టీ ప్రధాన కార్యాలయం రావల్‌పిండిలో ఉంటుందనీ, కాశ్మీర్ విముక్తి తుది పోరాటానికై ప్రజలను తయారు చేసి ఆజాద్ కాశ్మీర్, జమ్మూ కాశ్మీర్ డిజాద్ ప్రభుత్వ ప్రతినిధులుగా తనను గుర్తించేందుకై ప్రయత్నిస్తుందని తెలుస్తున్నది.

నిన్నటి రోజు సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలను ధృవపరిచేందుకై ఆరు వారాలలోగా కార్యకర్తలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తారని కూడా తెలుస్తున్నది.

ప్రస్తుతం ఈ ప్రాంతంలో గులామ్ అబ్బాస్ నాయకత్వాన నడిచే కాశ్మీర్ ముస్లిం సమాఖ్య ఆవేపకైక రాజకీయ పార్టీ మాత్రమే ఉంది.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ అధ్యక్షుని ఎన్నికకై గత సంవత్సరం జరిగిన చర్చలలో ఈ పార్టీ అభ్యర్థి కుర్షీద్ పై వోడిపోయాడు.

కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖ దాటేందుకు ఈ విషయంపై తుదినిర్ణయాన్ని గైకొనేందుకు ఈ మధ్యనే కాశ్మీర్ ముస్లింసమాఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి నిశ్చయించింది.

కుర్షీద్ ఇరవాటాలలో పెట్టడమే తన ఉద్యమం యొక్క లక్ష్యం అని పరిశీలకులు భావిస్తున్నారు.

(పి. టి. ఐ)

సంఘ సేవకుల మహాసభ

—*—

భారత ప్రతినిధి వర్గానికి బి. యస్. మూర్తి నాయకత్వం

మద్రాసు, ఆగస్టు 12

ఆగస్టు 19 నుండి 25వ తేదీవరకు బ్రియోడిజనిరోలో జరుగనున్న 11 వ అంతర్జాతీయ సంఘ సేవకుల మహాసభకు భారతదేశం తరపున్న సంస్థలు ప్రతినిధులకు కేంద్ర సమాజ సంక్షేమ శాఖ వృద్ధి శాఖా ఉపమంత్రి శ్రీ బి. యస్. మూర్తి నాయకత్వం వహిస్తారు.

భారత దేశానికి తిరిగి వచ్చేముందు తాము అమెరికాలో పర్యటించడానికి నిర్ణయించుకున్నామని శ్రీ మూర్తి పత్రికా విలేకరులతో అన్నారు.

(యు. యస్. ఐ.)

బెర్లిన్ సమస్య:

అగ్రరాజ్య చతుష్టయ చర్చలు జరపాలని అమెరికా ప్రతిపాదన

—:(o):—

సోవియెట్ యూనియన్ పునః పరిశీలించగలదని ఆశాభావం

వాషింగ్టన్, ఆగస్టు 12

బెర్లిన్ సమస్యపై అగ్రరాజ్య చతుష్టయ చర్చలు జరపాలన్న ప్రతిపాదనను సోవియెట్ యూనియన్ పునస్సమాలోచించగలదన్న ఆశాభావాన్ని అమెరికా నేడు వ్యక్తం చేసింది

ఈ ప్రతిపాదనను అమెరికా ఇంతకు ముందు ఒక మాటు చేసింది.

తూర్పు జర్మనీని రెచ్చగొట్టే ఉద్దేశంతో పశ్చిమ బెర్లిన్‌లో అమెరికా కవ్వింపు చర్యలు జరుపుతున్నదని ఆక్షేపణ తెలుపుతూ సోవియట్ యూనియన్ పంపిన ఒక లేఖకు సమాధానమిస్తూ అమెరికా పై విధంగా తెలిపింది. సోవియట్ ఆరోపణలు కేవలం ఆధార రహితమైనవని అమెరికా తన సమాధానంలో పేర్కొన్నది.

'పరిశ్రమలలో మహిళలు'

—*—

కొత్త డాక్యుమెంటరీ చిత్రం

బొంబాయి ఆగస్టు 11

ఫిల్మ్స్ డివిజను వారు "పరిశ్రమలలో మహిళలు" అనే పేరుతో తీసిన వార్తా డాక్యుమెంటరీ చిత్రం దేశం అంతటా నిన్న 10వ తేదీన విడుదల అయింది. దేశంలోని వివిధ పరిశ్రమలలో స్త్రీ కార్మికుల నిరిగతులను అభివృద్ధి పరచడానికి ఏయే చర్యలు తీసుకున్నదీ ఈ ఫిల్ములో చిత్రించారు. వారి పని పరిస్థితులను ఏ విధంగా అభివృద్ధి పరచింది. ఆడ కూలీలూ వారి పిల్లల నిమిత్తం ఏయే సంక్షేమ పథకాలను అమలు జరిగింది, ఈ చిత్రంలో చూడవచ్చును

పరిశ్రమలో స్త్రీలు ఇరవరకు ఎటువంటి దుర్భర పరిస్థితులలో పని చేస్తూ వచ్చింది. కూడా ఇందులో చూపించారు.

వార్తా చిత్రం

దేశం అంతటా ఈ జాగ్రాంతంలో విడుదల కానున్న భారతీయ వార్తా చిత్రంలో లోకమాన్యుని 42 వర్ధంతి సందర్భంలో ఆయనను స్మరించుకుంటూ బొంబాయి పౌరులు ఏ విధంగా శ్రద్ధాంజలి ఘటించింది ఈ చిత్రంలో చూడవచ్చును

మద్రాసువద్ద పొన్నేరిలో జరిగిన రైలు ప్రమాద దృశ్యాలు వీధులలో జోగా బొగ్గుగని వద్ద సంభవించిన అగ్నిప్రమాదం. వైజ్ఞానిక పరిశోధనా, పాడ్యక్రమాల వ్యవహారాల మంత్రిత్వశాఖ మైసూరులో ఏర్పాటుచేసిన రచయితల సమావేశం. హైదరాబాద్ లోని శిశు ఆరోగ్య సంస్థకు సంబంధించిన దృశ్యాలు కూడా ఇందులో చేర్చబడ్డాయి.

శ్రీ నగర్ లోని సామిక సేవా శిబిరంలో జాతీయ సైనిక విద్యార్థి దళానికి చెందిన విద్యార్థుల కార్యకలాపాలూ ఉన్నాయి. జరిగేజాల్వ అనియా ఆటల పోటీలై బెంగుళూరులో భారతీయ క్రీడాకారులు తర్ఫీదు పొందడం మొదలైన అంశాలు కూడా ఇందులో ఉన్నాయి.

రుమేనియాలో పారిశ్రామిక ఉత్పత్తుల ధరల తగ్గుదల

బుఖారెస్ట్, ఆగస్టు 11

రుమేనియా మంత్రి మండలి కొన్ని పారిశ్రామిక సరుకుల ధరలు తగ్గించివేశారు. 1962 జూలై 16 నుంచి ఈ కొత్త తగ్గింపులు అమలులో కొస్తాయి.

పావడాలూ బ్లౌజులూ లోపలి తొడిగే దుస్తులూ రుమాళ్లు వీటి కుపయోగించే ఒకే రంగు వస్త్రాల ధరలు సగటున నూటికి 30 వంతులు తగ్గింది ఆ ప్రకారం ఆయా దుస్తుల ధరలు నూటికి 11 నుంచి 36 వంతులు తగింది. సిరికంకని కోట్లు టోపీలూ చేతులు గుడ్డలూ వీటి ధరలు నూటికి 47 వంతులు తగ్గింది. రకరకాల లేత గడియారాల ధరలు కూడా, నూటికి 16 వంతులు తగ్గించారు

ఆర్థిక ఒత్తిడిలేకుండా కాంగోలో కాటంగా విలీనీకరణ

బ్రిటన్ వైఖరి

ఐక్యరాజ్యసమితి ఆగస్టు 11

కాటంగాను కాంగోలో పునర్విలీకరించే విషయంలో కాము సుముఖంగానే ఉన్నప్పటికీ, ఆర్థిక ఒత్తిడి తీసుకొనిరావడం ద్వారా అలా చేయడానికి అంగీకరించబోనని బ్రిటన్ ఐక్యరాజ్య సమితికి తెలిపింది. బ్రిటన్ ప్రతినిధి కరీలోవ్ బ్రోవే ఈ విషయాన్ని సమితికి తెలిపారు.

సదీ జలాల సమస్యపై కేంద్రం వైఖరి

—*—

నావిలాల విమర్శ

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు ఆగస్టు 11

శ్రీ నావిలాలగోపాలకృష్ణయ్య మా విలేకరితో మాట్లాడుచూ కేంద్ర ప్రభుత్వం కృష్ణా గోదావరినదుల రెండింటికీ కలిపి ఒక రివర్ బోర్డును ఏర్పాటుచేసే విషయాన్ని తిరిగి బయటపెట్టిందని మహావీది తవితి వర్ధన శాసేరి, యమునానదులన్నింటికి ప్రత్యేకంగా ఒక్కొక్క బోర్డును ఏర్పాటు చేస్తూ, కృష్ణా గోదావరుల విషయంలో మాత్రం రెండింటికీ కలిపి ఒకబోర్డు ఉండాలనడంలో అపోహలు బయలు దేరే అవకాశం గలదని. అన్నారు.

ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తుకు సమోజ్జ్వల యావురేఖల దిద్దునటి కృష్ణా, గోదావరి నదుల విషయంలో కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి గర్హనీయంగా ఉన్నదని ఏపోరాటీయాలు ప్రజానం ఈ వైఖరికి కారణమైఉంటుందని ఆంధ్రులు అభిప్రాయ పడవలసి వస్తుందనీ, పదే పదే కేంద్రప్రభుత్వం నిష్పక్ష పాతంగా వ్యవహరిస్తుందని శాంతిస్తున్నా మనీ శ్రీ నావిలాల అన్నారు.

నదీ ప్రవాహాధారణ అనది ఉన్నపుడు ఒకనది ప్రాంతాలకు రెండవనది ప్రాంతాలకు సంబంధం లేనపుడు కృష్ణా నదినీరు గోదావరిలోకిగాని, గోదావరిలోని నీరు కృష్ణలోకిగాని ప్రవహించనపుడు ఈ రెండునదులను ఒకేనది క్రింద ఒకటి రెండింటికి కలిపి ఒకే బోర్డును పేర్చాలనుకొనటంలో అర్థంలేదని పైచెప్పి ఆ చర్య అనర్థదాయకమని శ్రీ నావిలాల అన్నారు.

గుల్జారీలాల్ నందా పోర్టు విషయం ముచ్చటిస్తూ ప్రజలు దాన్ని గూర్చి అతుర్దా పడుతున్నారు కాబట్టి ముందు పత్రికలలో ఆ నివేదిక ప్రచురించి తద్వారా ప్రజాభిప్రాయాన్ని గూడ తెలిసికోవాలని శ్రీ నావిలాల అన్నారు.

(వ్య. వి)

నికోలియెవ్ భూప్రదక్షిణ విశేషాలు

మాస్కో, ఆగస్టు 12

ప్రస్తుతం భూమిచుట్టూ ప్రదక్షిణం చేస్తున్న రష్యా తృతీయ రోదసియాత్రికుడు మేజర్ ఆండ్రియన్ నికోలాయేవ్ మూడవమారు రోదసి నౌకలో ఆహారం తీసుకొని మొత్తం ఏడు గంటల పాటు నిద్రపోయాడని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

మూడవ పోస్టాక్ రోదసినౌకలో అంతా సక్రమంగానే ఉన్నదనీ మిగతా వివరాలు నేడు ప్రకటించ గలరని మాస్కో రేడియో సమాచారం తెల్పింది నేడు స్థానిక కాలమాన ప్రకారం ఉదయం గం. 9-30 లకు, వోస్టాక్ పన్నెండు ప్రదక్షిణాలకుపైగా చేసిందనీ మొత్తం 310,000 మైళ్లు ప్రయాణం చేసిందని సోవియట్ వార్తా సంస్థ ప్రకటించింది.

మేజర్ నికోలాయేవ్ 68 1/2 గంటలు కొనసాగుట కొప్పున భూప్రదక్షిణం చేస్తున్నాడు ఈయన మూడురోజులపాటు రోదసిలో ఉంటాడని ధృవ పడని వార్తలవల్ల తెలుస్తున్నది.

రోదసినౌకలో ప్రత్యేక్యంగా అమరిన టెలివిజన్ పరికరాలద్వారా మేజర్ నికోలాయేవ్ నౌకలో భారరహిత స్థితిలో గాలిలో తెలియాడుతున్న ఒక రిబ్బన్‌ను పట్టుకొంటున్న దృశ్యాన్ని సోవియట్ టెలివిజన్ ప్రత్యేకంగా, ఒక ఫిల్ము ప్రదర్శనద్వారా చూపించారు.

పగటిపూట దక్షిణ అమెరికా ప్రాంతంమీదుగా ఎగురుతూ, పర్వతాలను, నదులు రహదారులను చూచినట్టు నికోలాయేవ్ శ్రీ కృష్ణేవ్‌కు నౌక నుండి సందేశం పంపినట్లు తెలుస్తున్నది.

తనకు ఆకలి బాగానే వేస్తున్నదని కూడా అతడు తెల్పాడు.

ఈ నౌక ఆటోమాటిక్ కంట్రోల్ లోఉంది నిద్రోయుండి లేచిన తరువాత నికోలాయేవ్ మరల భూమిమీదకు ప్రసారాలను చేస్తాడు. ఎప్పటికప్పుడు అతని ఆరోగ్యాన్ని గురించి తెలుసుకుంటూ జాగ్రత్తగా ఉన్నారు.

[పి. టి. ఐ.]

కోసంబి చౌహాన్‌ల రుమేనియ పర్యటన

బుఖారెస్ట్, ఆగస్టు 11

భారతీయ తత్వవేత్త వివేకానంద స్వామి శతవార్షికోత్సవ సందర్భంలో రుమేనియా శాంతిసంఘం ఆహ్వానంపై ప్రపంచ శాంతిసమితి సభ్యుడూ శాస్త్రజ్ఞుడూ ఆచార్య డి. డి. కోసంబి ఆసియా ఆఫ్రికా సంఘటిత భారత రచయితల సంఘం కార్యదర్శి యస్. యస్. చౌహాన్ రుమేనియాలో రెండువారాలు పర్యటించి జూలై 7న తిరిగి వెళ్ళారు. ఆగేర్పెస్ విలేకరితో కొసంబి ఇలా అన్నారు. రుమేనియా సమితి బాగా సంగ్రహిస్తారు. అందరిలోనూ అధిక ప్రశ్నాధారకులున్నారు. ఎంతో మంది రుమేనియా శాస్త్రజ్ఞుల్ని వారి వారి కృషి ద్వారా మే మెరుగుదుము.

రుమేనియా వ్యవసాయంలో నివసించాలా ముఖ్యమన్నారు. చౌహాన్. మీ వ్యవసాయసంస్థ మాకు గుణపాఠం మీ సమష్టిమాంత్రం మాకు మార్గదర్శి అన్నారు.

మూర్తు యూరోపీ ప్రజలగురించి పాశ్చాత్య సంస్కృతి లోతైన అబద్ధాలు రాస్తారో మీరు రుమేనియాపై తెలుసుంది. ఇకపై అబద్ధాలెవరూ నమ్మరని కోసంబి భారత ప్రజల కృతజ్ఞత వ్యక్తపరిచారు. రుమేనియా భారతదేశాల సంబంధాలు అన్నిరంగాలలో పెరుగుతాయన్నారు వారు

యునైటెడ్ సేల్స్ కంపెనీ షోరూమ్‌కు మంత్రి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11

ఫతేమైదాన్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్స్ వద్దనున్న యునైటెడ్ సేల్స్ సర్వీస్ కంపెనీవారి షోరూమ్‌ను రాష్ట్ర కార్మిక రవాణామంత్రి శ్రీ వి. విగురుమూర్తి నేటిరాత్రి ప్రారంభోత్సవం చేశారు.

లాంబెట్టా డీలర్స్‌గాకంపెనీ వారిని నియమించారు.

ఎగుమతికి ముందే అన్నివస్త్రాలపై తనిఖీ

వస్త్ర పరిశ్రమనిధికమిటీ నిర్ణయం

బొంబాయి ఆగస్టు 11

విదేశాలకు ఎగుమతిచేసే నిమిత్తం ఓడలకు ఎత్తకముందు అన్నిరకాల వస్త్రాలను తనిఖీ నిర్వహించాలని నూలు బట్టల నిధినంస నేటి సమావేశంలో నిర్ణయించింది.

ప్రమతి ఈ తనిఖీ చెక్ స్పెషల్ కమిషనర్ నిర్వహిస్తున్నారు

[యు. ఎన్ ఐ]

తీరిక వేళల్లో ఐచ్ఛిక ప్రజాసేవ

—:(o):—

శ్రీ గుల్జారీలాల్ నందా ఉద్బోధ

న్యూఢిల్లీ ఆగస్టు 12

దేశంలో ప్రజాస్వామిక పాలనా వ్యవస్థలకు పటిష్టంగా నిలపాలంటే ప్రజల ఇచ్ఛిత సహాయ సహకారాలతో అవసరమనికమక ప్రజలు తీరిక సమయాన్ని దినికై వినియోగించాలని కేంద్ర ప్రణాళికల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారత సేవక్ సమాజ్ స్థాపనదినోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

భారత సేవక్ సమాజ్ తన ఆదర్శాలను యింకా విస్తృతంగా ప్రచారం చేయడం కోసం సంస్థాపద్ధతులను పటిష్టం పునర్ వ్యవస్థీకరించ వలసి ఈమధ్యనే నిర్ణయించారని మంత్రి అన్నారు.

[పి. టి. ఐ.]

ప్రపంచ దేశపటాల మహాసభ

—*—

బ్రాక్‌లో తొలిసమావేశం ప్రారంభం

జాన్ ఆగస్టు 12

ప్రపంచ దేశ పటాల మహాసభ తొలి సమావేశం ఇక్కడ ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన జరుగుతుంది వివిధ దేశాలకు చెందిన 150 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

మూడు వారాలపాటు కొనసాగే ఈ సమావేశంలో పరిశుభ్రత కొకటి పరిమాణం చొప్పున మొత్తం ప్రపంచానికి చెందిన పటాలను సిద్ధం చేయడానికి తీసుకోవలసిన చర్యలను నిర్ణయించడం జరుగుతుంది

యావత్ప్రపంచ రాజ్యాల ఒప్పందంతో ఒకే విధమైన పటాలను సిద్ధం చేయాలని 50 లక్షల క్రితం ప్రపంచ రాజ్యాలు సంకల్పించాయి.

ఈ దృష్టాంతర కార్యాన్ని నిర్వహించడానికి మొత్తం ప్రపంచ రాజ్యాలతో సమాలోచించ డానికి ప్రప్రథమంగా ఒక సంమాన్ని అంతర్జాతీయ భౌగోళిక కాంగ్రెస్సు సంఘం 1881 ప్రాంతంలో ఏర్పాటు చేసింది. 1909లో ప్రభుత్వాల స్థాయిన ప్రయత్నం జరిగింది.

1947లో అంతర్జాతీయ వాయు మార్గాల పటం తయారు చేయబడింది. అలాగే సముద్ర పటాన్ని కూడా తయారు చేస్తున్నారు.

ప్రపంచ పటం సిద్ధం చేసేటప్పుడు ప్రపంచ జలభాగాయ పటాన్ని కూడా అందులో చేరుస్తారు.

(యు. ఎన్. ఐ. యు. పి. ఐ)

చలన చిత్రాల ద్వారా రష్యన్ భాషాబోధన

మాస్కో, ఆగస్టు 12

సోవియట్ దేశంలోని విదేశ విద్యార్థుల కోసమై "రష్యన్ భాష నేర్చే చలన చిత్రాలను" మాస్కోలోని సులభ విజ్ఞాన ఫిల్ముస్టూడియో నిర్మిస్తూంది. ఇంగ్లీషు మాట్లాడే విద్యార్థులకు తొలి చలనచిత్రం అప్పుడే పూర్తి అయింది. ఫ్రెంచి జర్మన్ భాషలు మాట్లాడే విద్యార్థుల కోసం త్వరలోనే చిత్రాలు నిర్మించబడతాయి.

శబ్దోచ్చారణను స్పష్టంగా చూపడానికి ఎక్స్‌రే యంత్రాల సాయంతో కొన్ని దృశ్యాలు తీయబడ్డాయి

సోవియట్ పెకండరీ స్కూలు విద్యార్థుల కోసం కొన్ని చిత్రాలు నిర్మించబడుతున్నాయి. ఇంగ్లీషు ఫ్రెంచి భాషలు నేర్చుకుంటున్న పిల్లలకు వేరు చిత్రాలు నిర్మించబడ్డాయి విద్యార్థులు మాటాడే భాషకు అలవాటు పడేటటు చేయడం వాటి ప్రధాన లక్ష్యం.

ఈ చిత్రాలలో పూర్తి కథ వుంటుంది. నాటి నటులు పాల్గొంటారు. కామెంటరీ వుండదు. పాత్ర సంభాషణలలోని భాగాలే సం

బలాబలాలు తేల్చుకోవడానికి అకాలీ ప్రత్యర్థివర్గాల యత్నం

మాస్టర్ తారాసింగ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదిస్తామని లక్ష్మణ్‌సింగ్ గిల్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 12

శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు నిషేధపుటాజ్ఞలు జారీచేసినప్పటికీ, స్వర్ణదేవాలయం ఆవరణలో యీ నెల 18వ తేదీ సమావేశం జరుపాలని తిరుగుబాటు వర్గంవారు తమకృత నిశ్చయం ప్రకటించడంతో అకాలీదళంలోని రెండు ప్రత్యర్థి వర్గాలు తమ బలాబలాలు తేల్చుకోవడం తప్పదని నేడు వెల్లడైంది.

శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుగుబాటు వర్గంలో ప్రముఖ వ్యక్తుడు అయిన శ్రీ లక్ష్మణ్ సింగ్ గిల్ నేడు విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ అధ్యక్షుడు శ్రీ కృపాల్‌సింగ్ నిన్న అమృత్‌సర్‌లో ప్రకటించిన నిషేధపు టాజ్ఞను వమాలు చేశారు. అటువంటి ఆదేశాలు యిచ్చే అధికారం ప్రధాన కార్యదర్శి అయిన తనకు మాత్రమే కలదని అధ్యక్షునికి ఆ అధికారాలు లేవని చెప్పారు అయిన.

తిరుగుబాటు వర్గంవారు స్వర్ణ దేవాలయంలో ప్రవేశించకుండా బలప్రయోగం ద్వారా అడ్డుపడితే తాము ఏమి చేస్తారని విలేకరులు ప్రశ్నించగా, అందుకుతాము ఇప్పుడు ఏమీ చెప్పలేవని. కాని అక్కడ సమావేశం జరపాలని మాత్రము దృఢనిశ్చయముతో వున్నామని శ్రీ గిల్ బదులు చెప్పారు.

ఈ నెల 19 వ తేదీ అకాలీదళం సర్వ సభ్యసమావేశం జరిగేలోగా తమ వర్గం బలం అంచనా వేసుకోటానికి గాను తిరుగుబాటు వర్గం నాయకుడు సంత్ ఫతేసింగ్ ఈ సమావేశం ఏర్పాటు చేశారు. అకాలీదళం నాయకత్వం విషయమై మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్ మధ్య చిరకాలంగా సాగుతున్న వివాదం 19 వ తేదీ సమావేశంలో నిర్ణయంకాగలదని భావిస్తున్నారు ఫతేసింగ్‌ను ప్రత్యేకంగా బలపరుస్తున్నారన్న కారణంపై కాలమలది సభ్యులను సమావేశానికి మాస్టర్ తారాసింగ్ ఆహ్వానించలేదని శ్రీ గిల్ చెప్పారు. అకాలీదళంలోను శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీలోను అత్యధిక సంఖ్యాకులు ఫతేసింగ్‌ను బలపరుస్తున్నారని కూడా శ్రీ గిల్ పేర్కొన్నారు.

ఫతేసింగ్ గత సంవత్సరం అకాలీదళం అధ్యక్ష పదవిని నిరాకరించకపోయిన విషయంలో మాస్టర్ తారాసింగ్ రంగంలో వుండేవాడు కాదని శ్రీ గిల్ అన్నారు

19 వ సమావేశం తిరుగుబాటువర్గం వారు మాస్టర్ తారాసింగ్‌పై విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించగలరనికూడా ఆయన చెప్పారు.

గురుద్వారా ప్రబంధక్ కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయవలసిందిగాతమవర్గంవారుసమావేశంలో శ్రీ కృపాల్ సింగ్‌కు నోటీసు యిస్తారని. కమిటీఅధ్యక్షునిపై విశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదిస్తారని ఆయన పేర్కొన్నారు.

సంత్ ఫతేసింగ్ గురుద్వారా ప్రబంధక్ కమిటీ కార్యవర్గానికి జామినెట్ చెసి ఆ సంఘం అధ్యక్ష పదవికి పోటీచేయవలసిందిగా ఆయనను కోరవలెనన్న ప్రతిపాదన వున్నట్టు శ్రీ గిల్ తెలియజేశారు. ఫతేసింగ్‌కుస్థానం కల్పించేనిమిత్తం తమ నిష్క్రమణానికి రాజీనామా యివ్వడానికి అయిదుగురు సభ్యులు తమ సంసిద్ధత ప్రకటించారని అన్నారు శ్రీ గిల్.

15 వ తేదీ ఏర్పాటైన తిరుగుబాటు వర్గం సమావేశానికి హాజరు కావలసిందిగా 250 మంది అకాలీదళ సభ్యులను 96 మంది గురుద్వారా ప్రబంధక కమిటీ సభ్యులను 11 మంది రాష్ట్ర శాసనసభా సభ్యులను ఆహ్వానించామని కొద్దిమంది తప్ప అందరు హాజరు కావచ్చని భావిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు

అకాలీదళానికి చెందిన మూడు ఉపశాఖలపై మాస్టర్ తారాసింగ్ నాయకత్వం తొలగించాలని తిరుగుబాటు వర్గంవారు కోరుతున్నారని శ్రీ గిల్ తెలియచేశారు.

శిక్కుసంఘాన్ని మాస్టర్ తారాసింగ్ తన సొంత ఆస్తిగా భావిస్తున్నారని శ్రీ గిల్ ఆరోపించారు పతేసింగ్‌ను అకాలీదళం నుంచి పక్కకు తొలగించడంతో దానిని తన జాబితాలో సంఘంగా మార్చుటకు కాస్టర్ తారాసింగ్ ప్రయత్నిస్తున్నారని నిస్సందేహంగా ధృవపడిందని అన్నారు శ్రీ గిల్. మాస్టర్ తారాసింగ్ తంజాబీ సుబా కొరకు ఆమరణ నిరాహారదీక్ష మొదలుపెట్టి లక్ష్యాన్ని సాధించకుండానే దీక్ష విరమించినందుకు తమ సంఘం ప్రదర్శించిన విశ్వాసాన్ని కోల్పోయారని మరొక ఆరోపణ చేశారు. 1960 సంవత్సరంలో గురుద్వారా ఎన్నికలు మొన్నటి సాధారణ ఎన్నికలకు వమాలు చేసిన నిధులను తారాసింగ్ దుర్వినియోగం చేశారని కూడా ఆయనపై మరొక అభియోగం తెచ్చారు శ్రీ గిల్.

పంజాబీ సుబా సమస్యపై హిందువులు శిక్కులమధ్య మతపరమైన సమస్యలు ఏర్పడినందుకు మాస్టర్ తారాసింగ్ బాధ్యుడని అన్నారు ఆయన. సంత్ ఫతేసింగ్ ఉద్దేశిస్తున్న పంజాబీ సుబాకు

ఆఫ్రికా సమైక్యతా అవసరం

టునీషియన్ పత్రికలో ఎన్‌క్రుమా ఉద్ఘాటన

ట్యూనిస్ ఆగస్టు 12

ఆఫ్రికను తెగలు తెగలుగా విడిపోవడమే ఆఫ్రికా సమైక్యతకు ముఖ్యమైన ప్రమాదంగా ఉన్నదని ఘనా ప్రసిడెంట్ ఎన్‌క్రుమా నిన్న ఒక టునీషియన్ వారపత్రికలో ప్రకటన వ్యాసంలో హెచ్చరించారు.

ఆ ఫిన మధ్య విభేదాలను వలస తత్వవాదులు తమ స్వప్రయోజనాలకై వినియోగించుకుంటూ ఉన్నారని కూడా ఆయన అన్నారు.

తిరుచెంగోడ్ లోకసభ స్థానానికి ఉపఎన్నిక

ప్రశాంతంగా పోలింగ్ సమాప్తి

సేలం, ఆగస్టు 11

మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన మదిరపట్ట కార్టర్ పి సుబ్బారాయన్ తన పార్లమెంటరీ సభ్యత్వాన్ని రాజీనామా చేయటం ఫలితంగా ఖాళీ ఏర్పడినందున సేలం జిల్లాలోని తిరుచెంగోడ్ లోకసభ నియోజక వర్గంలో ఉపఎన్నిక సందర్భంగా నేడు పోలింగ్ జరిగింది

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ టి ఆర్. సెన్‌గోండ గౌండర్ డి యమ్ కె. అభ్యర్థిగా శ్రీ యస్. కందప్పన్ పోటీ చేశారు పి. టి. ఐ.

సోవియట్ వ్యాయామ కారుల గురించి చిత్రం

మాస్కో ఆగస్టు 12

ఎరబావ్‌లోని ఆర్మెనియన్ ఫిల్మ్ స్టూడియో సోవియట్ వ్యాయామ కారుల గురించి "కీర్తిలో డియాలు" అనే చలన చిత్రాన్ని నిర్మించింది. మూడు సార్లు ప్రపంచ పోటీలకు గా ప్రసిద్ధి కెక్కిన ఆర్మేనియన్ వ్యాయామ కారుడు అల్బర్ట్ అజిర్యాన్ యీ చిత్రంలో నాయకుడు ఒక గ్రామీణ కమ్మరి [అజర్యాన్ కూడా చిన్నప్పుడు కమ్మరి] వ్యాయామ కారుడై ప్రపంచ విజేత కావడం యీ చిత్రంలో యిది వర్ణించిన చిత్రంలో అనేక క్రీడా దృశ్యాలున్నాయి ప్రసిద్ధ క్రీడాకారులు చాల మంది యిందులో పాల్గొన్నారు.

ఎన్నికలనిర్వహణలో జిల్లా అధికారుల అధికారాలు: ఎలక్టోరల్ ఆఫీసర్ల సమావేశం చర్చ

హైదరాబాదు ఆగస్టు 12

నగరంలో జరుగుతున్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల రెండవనాటి సమావేశంలో నిన్నటిరోజు ఎన్నికల నిర్వహణలో జిల్లా అధికారులకు కావలసిన బద్ధమైన అధికారాలు కల్పించే విషయం చర్చకు వచ్చింది. ఎన్నికల సిబ్బంది పరిపాలనా సంబంధమైన సత్వాట్లు విషయంలోనే కూడా పరిశీలన జరిపారు

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం అధ్యక్షతనవహించారు.

ఎన్నికల నిర్వహణలో జిల్లా అధికారులకు కావలసిన బద్ధమైన అధికారాలు కల్పించే విషయం పరిశీలించి, యీప్రతిపాదనను అభిప్రాయం కొరకు వివిధ రాష్ట్రాలకు పంపాలని నిర్ణయించారు. లోపాలు వున్నటువంటి కొన్ని రకాల బాలెట్ పేపెలను ఉపయోగించరాదని సమావేశంలో నిర్ణయించినట్టు అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

లోకసభకు రాష్ట్ర అసెంబ్లీకి ఒకే సారి పోలింగ్ జరిగే సందర్భంలో ఒక్కొక్క పోలింగ్ స్టేషన్‌కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసరు నలుగురు పోలింగ్ ఆఫీసర్లు పరిశీలకులు అంగీకరించారు ఓట్ల లెక్కింపులో పాల్గొనే సిబ్బంది సాధారణంగా పోలింగ్ డ్యూటీ ఉండరాదని కూడా అంగీకరించారు. కొన్ని లోపాలు ఉన్నప్పటికి ఇవ్వడు అమలు జరిపిన విధ గా ఉపాధ్యాయులను గ్రామాధికారులను నియమించే పద్ధతి ముందుకూడా కొనసాగాలని అంగీకరించారు.

ఎన్నికలకార్యక్రమాన్ని నిర్ణయించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన స్థానిక సెలవు రోజులను గుర్తించనక్కర లేదని తీర్మానించారు

పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లను బాలెట్ పేపర్లపై తప్పనిసరి లేకుండా అక్షర క్రమంలో ముద్రించడంలో వున్న చిక్కులనుగురించి కూడా చర్చించారు

ఇంటిపేర్లు దేశంలోని అన్ని ప్రాంతాలలో వాడుకలో లేవు. సాధారణంగా వాడుకలోవున్న పేరు ఆ తరువాత ఇంటిపేరు బాలెట్ పేపర్‌పై ముద్రించాలని, నామినేషన్ పత్రాలతో పాటు అభ్యర్థి యీ సమాచారం అందచేయాలని ఎక్కువమంది అభిప్రాయం ప్రకటించారు. డాక్టర్ పండిట్ మహారాణి. మహారాజకుమార్ మొదలైన విరుదులను బాలెట్ పేపర్‌పై ముద్రించరాదని కూడా అంగీకరించారు.

పోలింగ్ కేంద్రం బారిగా ఓట్లను లెక్కించడంవల్ల పలు ప్రాంతాలు తమకు వ్యక్తిరేకంగా ఓటు చేసిందీ రాజకీయ పక్షాలకు తెలియగల అవకాశం ఉన్నందున వివిధ పోలింగ్ కేంద్రాలలోని బాలెట్ పేపర్లను కలిపివేసిన మీదట లెక్కించడం అభిలషణీయమా అనే విషయాన్ని పరిశీలించారు.

పి. టి. ఐ.)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయం

(1వ పేజీ తరువాయి

పెక్కుమంది కాంగ్రెసు వ్యక్తులు భావిస్తున్నారు. భాగ్యవంతులు మరింత ధనవంతులుగా నూ, పేదవారుమరింత పేదలుగానూ తయారయ్యారని వారు భావిస్తున్నారు.

మొదటి రెండు ప్రణాళికలను అమలు పరచిన ఫలితంగా పెరుగుతున్న జాతీయ ఆదాయపంపిణీ విధానంపై ప్రణాళికా సంఘంయూహించిస్తున్న నివేదికనుకూడా ఎ. ఐ. సి. సి. సమావేశంలో పరిశీలించవచ్చు. ప్రాపెపర్ పథకాలు రూపొందిస్తున్న ఈ నివేదిక మరి మూడు నాలుగు వారాలలో సిద్ధం కావచ్చని భావిస్తున్నారు.

గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి చెందిన నియోజక వర్గాలలో వచ్చే ఎన్నికలకు అభ్యర్థులను మరుగుగానే నిర్ణయించాలనే చర్య కాంగ్రెస్ సంస్థను పటిష్టవంతం చేసే సంఘటితంగా వచ్చే ఎన్నికలను ఎదుర్కొనవచ్చని కాంగ్రెస్ వర్గాలవారు భావిస్తున్నారు. ఈ నిర్ణయం అత్యంత ప్రశ్నార్థమైన చర్య అని వారు భావిస్తున్నారు.

గత జూన్‌లో ఢిల్లీలో జరిగిన ఎ.ఐ.సి.సి. సమావేశంలో ప్రధాని నెహ్రూ వెల్లడించిన అభిప్రాయానికి అనుగుణ్యంగా వర్కింగ్ కమిటీ ఈ నిర్ణయం గైకొన్నదని కాంగ్రెస్ వర్గాల వారు భావిస్తున్నారు.

ఎన్నికలకు ముందు అనుద్దేశంగా అభ్యర్థులను నిర్ణయించడంకంటె వచ్చే ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయక కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరారంభంలోనే ప్రారంభించడం ఉచితమని ప్రధాని నెహ్రూ లోగడ సమావేశంలో అన్నారు. గత సాధారణ ఎన్నికలలో లోక్ సభ అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థులలో 1,191 మంది ఓడిపోయారు. లోక్ సభకు పోటీ చేసిన వారిలో 38 మంది అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసిన వారిలో 1,168 మంది ఓటమి చెందారు.

డాక్టర్ బి. సి. రాయ్ పుదుచేరి తమ దాసీ టాండమల మృతికి సంతాపం తెలుపుతూ వర్కింగ్ కమిటీ రెండు తీర్మానాలను ఆమోదించింది

మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారం

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షుడు శ్రీ దేశ్ లెజో రాజీనామా చేయాలని ఎడుగురుసభ్యులుగల క్రమశిక్షణా సంఘం గైకొన్న చర్యకు వర్కింగ్ కమిటి ఆమోదించింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ మండ్లాయ్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ నాయకత్వంపై ఓటింగ్ గైకొనడంతో మధ్యప్రదేశ్ నాయకత్వంలో సంతృప్తికర పరిస్థితి నెలకొన్నదని కూడా వర్కింగ్ కమిటి అభిప్రాయపడింది.

రాజస్థాన్ కాంగ్రెస్ వ్యవహారం

రాజస్థాన్ కాంగ్రెస్ వ్యవహారాలపై శ్రీ సిండూజాయ్ దేశాయ్ సమర్పించిన నివేదికనుకూడా వర్కింగ్ కమిటి పరిశీలించింది. కాని సవివరమైన చర్య గైకొన్నది వెల్లడించడానికి మాత్రం కాంగ్రెస్ వర్గాలవారు తిరస్కరించారు.

పి. సి. సి.కి ఎన్నికైన అన్నివదవులకు రాజీనామా చేయవలసినదిగా శ్రీ కుంభరామ్ ఆర్యాను క్రమశిక్షణా సంఘం కోరింది. కాని ఇంత వరకూ అయన రాజీనామా చేయకపోవడంలో రాజస్థాన్ కాంగ్రెస్ రాజకీయ పరిస్థితి యథాతథంగానే ఉన్నది.

అస్సాం వరదలపై నివేదిక

అస్సాం వరదలపై నివేదికను రూపొందించివిపత్తిని తట్టుకొనేందుకై గైకొనవలసిన చర్యలను కూడా సూచించవలసినదిగా కేంద్ర ఇరిగేషన్ మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను వర్కింగ్ కమిటి అభ్యర్థించింది.

(యు.యన్.ఐ.)

మాల్దాలో ప్రబలంగా వచ్చిన పక్షవాతం

కలుషితమైన ఆవమానె కారణమట

కలకత్తా ఆగస్టు 12

మాల్దాలో యిటీవల విశేషంగా వచ్చిన పక్షవాతం వ్యాధికి కారణం పూర్తిగా కలుషితమైన ఆవమానే కాని గోధుమపిండి కాదని అఖిలభారత ప్రజారోగ్య పరిశోధనా సంస్థ నిర్ణయించింది.

ఈ పరిశోధనా సంస్థకు చెందిన పశ్చిమ బృందం జరిపిన దర్యాప్తు, పరిశోధనలవల్ల స్థానిక మార్కెట్లలో విక్రయించిన ఆవమానె విషపదార్థాలతో కలుషితమైనట్టు అభిప్రాయ పడారు

ఈ పరిశోధనా సంస్థ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ఏ పిన నివేదిక దిగుమతి అయిన గోధుమ పిండి వ్యాధికి కారణమని పేర్కొన్న ట్రాపికల్ మెడిసన్ సూచన నిర్ణయానికి విరుద్ధంగా వున్నది.

కేర్ అడ్మినిస్ట్రేటర్ ప్రకటన

అమెరికా సరఫరా చేసిన గోధుమ పిండి కలుషితమైనది కాదని పరిశోధనల ద్వారా ధృవపడుతుందని తాను మొదటి నుంచి విశ్వసిస్తున్నట్టుఆంధ్రప్రదేశ్‌లోని కేర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ. యస్. లూయి నేడు అంధ్రభూమి ప్రతినిధికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన విషపూరిత ఆహార పదార్థాల కేసులతో కేర్ సంస్థకు సంబంధం లేనప్పటికీ ఇండియాకు ఎగుమతి అయిన ఆహార పదార్థాలను అమెరికాలో పంపిణీ చేయడానికి సంబంధించిన ఆహార పదార్థాలపై విధించిన నియమనిబంధనలను అనుసరిస్తారని ఆయన పేర్కొన్నారు.

గత పది ఎళ్ళుగా అమెరికా నుంచి వస్తున్న ఆహార పదార్థాలవల్ల ఏ ఒక్క సందర్భంలోను జబ్బు కలగలేదని కూడా ఆయన అన్నారు.

నికోలయేవ్‌కు కార్పెంటర్ అభినందన సందేశం

మాస్కో ఆగస్టు 12

అమెరికన్ వ్యోమగాడు మేజర్ స్కాట్ కార్పెంటర్ పంపిన రేడియోను మూడవ వోస్టాక్‌లో భూప్రదక్షిణం చేస్తున్న మూడవ రష్యన్ రోదసి యాత్రికుడు మేజర్ నికోలయేవ్‌కు రిలే చేయడం జరిగినదని టాస్ నేడు పేర్కొన్నది.

కార్పెంటర్‌కు తన కృతజ్ఞతలు తెలపవలసినదిగా నికోలయేవ్‌ కోరినట్టు కూడా సోవియట్ వార్తా సంస్థ పేర్కొన్నది.

నికోలయేవ్‌కు తన సందేశాన్నిరిలే చేయవలసినదిగా పోవిచ్ పేపెస్‌ను కార్పెంటర్ నిన్న కోరాడు.

"భూప్రదక్షిణకై అంతరిక్ష యాత్ర చేస్తున్నందుకు నా అభినందనలు. మరోమారు రోదసియాత్ర చేయాలని ప్రగాఢంగా కాంక్షిస్తున్నాను మీ కార్యక్రమం విజయవంతం కాగలదని ప్రగాఢంగా ఆశాంక్షిస్తున్నాను సురక్షితంగా భూమికి చేరకాలనిఆశిస్తున్నాను అని కార్పెంటర్ తమ సందేశంలో పేర్కొన్నారు. ఎ.పి.

భారత హాకీ జట్టు జకార్తా రాక

జకార్తా, ఆగస్టు 12

ఈ నెల 24నుంచి ఇక్కడ ప్రారంభం కానున్న నాలవ ఆసియా గేమ్ పోటీలలో పాల్గొనే నిమిత్తం భారత హాకీ జట్టు సింగపూర్ నుంచి నేడు ఇక్కడకు చేరింది.

భారత జట్టుకు విజయావకాశాలు బాగా ఉన్నాయని కోచ్ గురుచరణ్ సింగ్ అన్నారు

ప్రస్తుతం మలయా పర్యటనలో ఉన్న శ్రీ పృథీపాల్ సింగ్ నేడు ఇక్కడకు వస్తారని ఆయన అన్నారు.

(ఎ.ఎన్.పి)

"సైనిక ఒప్పందాలు స్వాతంత్ర్యానికే ముప్పుచేటు"

రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ ఆగస్టు 12

నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు యదార్థంగా స్వాతంత్ర్య దేశాలుగా మనాలని వాంఛించే పక్షంలో సైనిక వప్పందాలకు సహాయాలకు దూరంగా ఉండాలని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు,

సమితి యువజన సంఘం తరఫున గౌరవార్థం ఏర్పాటుచేసిన విజ్ఞాన సభలో "అంతర్జాతీయ సంబంధాలలో జాతీయ స్వాతంత్ర్య స్థానం" అనే అంశంపై ప్రసంగిస్తూ సైనిక కూటమిలో కాని ఒక దేశం ప్రవేశిస్తే దాని అధికారాన్ని ఆదేశాన్ని గల మరొక దేశం దేశంలో పెట్టడమే"నని శ్రీ మీనన్ అన్నారు

ఒక సామ్యవాదానికి బదులు మరొక సామ్యవాదాన్ని ఎన్నుకొనవడమేనని ఆయన అన్నారు. ఆదిగా దినినవాడు స్వాతంత్ర్యం అనేది నామకమాత్రమే ఉంటుందని, ఆయన అన్నారు.

విశ్వశాంతికి సంఘర్షణా రహిత ప్రపంచ స్థానాలలోనూతనస్వాతంత్ర్య రాజ్యాలు ప్రయోజనకరమైన పాత్రను నిర్వహించదలచినట్లైతే అంతర్జాతంగా కాని బహిరంగంగా కాని తమ జాతీయత అణిగిపోకుండా చూడవలసిందని శ్రీ మీనన్ అన్నారు.

ఆర్థికాభివృద్ధి అవశ్యకతను పెంపొందించుకుంటూ ఆర్థికాభివృద్ధి పారదర్శకత్వం తన రాజ్యాలకు లేనప్పటికీ తన రాజ్యాధికారం తమ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని మరొకరికి వదలబోరాదని ఆయన అన్నారు. ఆ విధంగా చేసినట్లయితే కాంగో లోవలె స్వదేశంలో చిక్కులు ఎర్పడగలవని ఆయన హెచ్చరించారు.

ప్రతి దేశానికి తన ఆర్థిక వ్యవస్థలను సంరక్షించుకోగల శక్తి ఉండాలనీ లేనిపక్షంలో చిన్న రాజ్యాలు తుడిచి పెట్టుకుపోతాయని ఆయన అన్నారు

ఐదుగు దేశాలను అభివృద్ధి పరచడం ధర్మంగా భావించవలసిన స్థితిగమించి చేయకుండా కొన్ని దేశాలు వదలివేసే పక్షంలో జాతి విచ్ఛిన్నతకు శక్తులు చెలరేగి ప్రపంచ శాంతికి ముప్పు ఘటిస్తాయని ప్రమాదంఉన్నదని ఆయన హెచ్చరించారు.

స్వతంత్రంగా మనలేని దేశాలు అంతర్జాతీయ రంగాన తాను నిర్వహించవలసిన విధులను నిర్వర్తించలేవని ఆయన అన్నారు.

ఇండియాతో సహా కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు తమ దేశాలలో సోషలిజాన్ని అంతర్జాతీయ రంగంలో శాంతి విధానాన్ని అనుసరించాలని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మీనన్ అన్నారు.

పాక్ రాజకీయపార్టీకి రు. 50 వేల సహాయం

వాగ్దానంచేయలేదని అమెరికా దౌత్యప్రతినిధి ఖండన

కరాచీ ఆగస్టు 12

పాకిస్తాన్‌లో కొత్తగా ఏర్పడ్డ 'అలీ జమ్‌హూరీ' పార్టీకి తాము 50వేల రూపాయలు యిస్తామన్నట్టు చెబుతున్న వార్తలను లాహోర్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ ఖండించారు.

అమెరికా దౌత్య కార్యాలయానికి చెందిన ఇద్దరు అధికారులు డబ్బుయిస్తామని తన తో కొప్పినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి జహీర్ శుక్రవారంనాడు లాహోర్‌లో పత్రికా సమావేశంలో చేసిన ప్రకటనకు సమాధానంగా అమెరికా దౌత్య ప్రతినిధి పై విధంగా తెలియ చేశారు.

[పి. టి. ఐ.]

బీహార్ లో నదుల వరదల పెరుగుదల

పాట్నా ఆగస్టు 12

గంగానది వరదల వల్ల మాంఘీర్ జిల్లాలో పంద మైళ్ళని స్థిర్లం జలమయమైంది సుమారు లక్ష మంది ప్రజలు ఈ వరదలకు బలిఅయ్యారు.

బీహార్ లోని భాగల్ పూర్, పూర్ణియా, పశ్చిమ బెంగాల్ లోని మాల్దాజిల్లా అధికారులకు వరద పరిస్థితి పంపేశాలను మాంఘీర్ జిల్లా మేజిస్ట్రేటు పంపారు.

యానీజిల్ కాదా. ఖగేలియా సబ్ డివిజన్‌లోని సుమారు 10 వేల ఎకరాల పంటకు నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. ఖగేలియా సబ్ డివిజన్‌లోని రైలు కట్టలకు గంగానది జలం ఇరువైపుల పారుతున్నది.

సమాస్తిపూర్ సబ్ డివిజన్‌లో గండక్ నది వరద తిరిగి ఉధృత రూపం దాలుస్తున్నది.

పూనా ప్రాంతంలోని ప్రమాదకర పరిస్థితి నమాదు వాటిల్లే పరిస్థితి నెలకొంది.

అస్సాంలో వరదలవల్ల పలురూపులటిని పదలొండు గ్రామాలు జలమయమయ్యాయని శ్రీ సిన్హా తెలిపారు.

[పి.టి.ఐ.]

లెబనాన్ సరిహద్దులలో సిరియా సేనల మోహరింపు

న్యూయార్క్ ఆగస్టు 12

అరబ్ రిపబ్లిక్ పిలుపులు చొచ్చుకువచ్చడాన్ని నిరోధించడానికై లెబనాన్ సరిహద్దుపొడుగునా సిరియా సేనలు మోహరించి నిలిచారు.

అక్కడ అరబ్ రిపబ్లిక్ పిలుపులకు లెబనాన్ గుండా ఆయుధాలు సరఫరా అవుతున్నాయనికూడా సిరియా అధికారులు ఆరోపిస్తారు.

పి.టి ఐ.)

"న్యూయార్క్ పర్యటన విజయవంతమైనది"

సింగపూర్ ప్రతిపక్షాల ప్రతినిధివర్గం ప్రకటన

సింగపూర్ ఆగస్టు 12

సమితి వెళ్ళి నేడు తిరిగి వచ్చిన సింగపూర్ ప్రతిపక్షాల తిరిగి ప్రతినిధి వర్గం తమ పర్యటన ప్రయోజనకరమూ విజయవంతమూ అయినదని నేడు ఇక్కడ పేర్కొన్నది. (ఎ ఎఫ్ పి)

ఇరాన్ లోని పాకిస్తాన్ వారికి దేశ బహిష్కరణ ప్రమాదం

డాకా ఆగస్టు 12

ఇరాన్‌లో నివసించే పాకిస్తానీయులను అక్కడినుంచి దేశ బహిష్కరణ చేసే ప్రమాదం ఉన్నదని కొంతమంది పాకిస్తానీయులు ఇక్కడ ప్రచురించిన లేఖద్వారా తెలుస్తున్నది

పి. టి ఐ.)

విజయవాడ హైదరాబాద్ రేడియో స్టేషన్లసంయుక్త కార్యక్రమ సలహాసంఘం

న్యూఢిల్లీ ఆగస్టు 12

విజయవాడ హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రాలకు సంబంధించిన సంయుక్త కార్యక్రమ సలహా సంఘ సభ్యులుగా రెండేళ్ళపాటు ఈ క్రింది వారిని నియమించారు.

కౌన్సిల్ సభ్యురాలు శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి కాసిన సభ్యులు శ్రీదంటు భాస్కరరావు. శ్రీయుతులు కాటూరి వెంకటేశ్వరరావు యం. వి. పూర గుప్తా. దేవులపల్లి రామానుజరావు

పి. టి. ఐ.)

బెంగాల్‌లో 'ప్యాకేజ్ ప్రోగ్రామ్'కు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

కలకత్తా ఆగస్టు 12

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నేడు బర్డ్వాన్‌లో ప్యాకేజ్ ప్రోగ్రామ్‌కు ప్రారంభోత్సవం జరిపారు. బెంగాల్ రాష్ట్రంలో సాంద్ర వ్యవసాయ పద్ధతి అమలు పరచడం యిదే మొదటి పారి. [పి. టి. ఐ.]

అధికారుల, ప్రజలమధ్య సహకారం సాధన

భారత్ సేవక్ సమాజ్ కృషికి గొప్ప విజయమని డాక్టరు బూర్గుల ప్రశంస

హైదరాబాదు, ఆగస్టు 12

భారత్ సేవక్ సమాజ్ ఆంధ్రప్రదేశ్ శాఖ సంస్థాపనా వార్షికోత్సవం నేడు జరిగింది ఈ సందర్భంలో నేడుసాయంత్రం శ్రీబూర్గుల రామకృష్ణారావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సమాజ్ లక్ష్యాలను పునరుద్ఘాటించి ప్రజావసరాలైన ఆహారం బట్ట గృహవసతి ఆరోగ్య విద్య విషయాలలో ఆశయ సాధనకు కృషి చేయాలని తీర్మానించారు.

శ్రీ రామకృష్ణారావు అధ్యక్షోపన్యాసంలో యిలా అన్నారు. ప్రజాశక్తి లక్ష్యాల సాధనలో ప్రజలు పాలొగొనాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ఏర్పడ్డ క్రికం యీ సంస్థను స్థాపించారు ప్రజాశక్తి సంపూర్ణ కృషితో యిది అనతికాలంలో సంస్థగా తోడ్పడుతున్నది. అధికారులు ప్రజలు మధ్య సన్నిహిత సహకారం సాధించడమే సమాజ్ సాధించిన గొప్ప విజయమని ఆయన ప్రశంసించారు.

సమాజ్ ద్వారా గ్రామీణ ప్రజలలో సమైక్యతత్వం ఏర్పడిందని రాష్ట్ర ప్రజాశక్తి శాఖామంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ యం. వీరవింగరావు నగర శాఖ కన్వీనర్ ప్రొఫెసర్ జి. యస్. ఖాన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ యస్. వి. అయ్యర్ సభలో మాట్లాడారు. (పి.టి.ఐ.)

ఆకాశవాణి

మంగళవారం
14-8-1962

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 మంగళవాద్యం 6-35 భక్తి రంజని విజయవాడ నుండి రిలే 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 విజయవాడ వలె 9-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 కంఠీరరావు సితార్ 8-45 ప్రసార సమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00నుగం సంగీత్ 1-15 గోవిందరావ్ రాజూర్కర్ ఖయాల్ 1-30 వాద్య గోష్ఠి 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ విలవలె 2-10 ఉర్దూలో వార్తలు 2-30 హైదరాబాద్ విలవలె 2-30 వాతావరణ మూడ స. ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్య సంధిని విజయవాడ నుండి రిలే 6-30 నగరవాణి స్వాతంత్ర్య వాహిని వాటిక 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ శోభలకు 7-30 సుగమ్ సంగీత్ 7-45 రేడియో వార్తావాహిని 8-00 ఈద్-ఇ-మిలాద్ 8-15 శోభల ఉత్సవాలకు జవాబులు 8 30 కర్ణాటక గాత్ర సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో 9 30 హిందూస్థానీ సంగీత కచేరి (బొంబాయి నుండి రిలే) 11-00 వాతావరణ మూడస ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ 4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 తరువాయి

49.02 మీ 6120 కిలోసై

8-00 హైదరాబాదు ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ 7140 కిలోసై)

మ: 12 30 హైదరాబాద్ ఎ వలె 2-00 కర్ణాటక గాత్ర సంగీతం 2-30 వాతావరణ మూడస ప్రసార సమాప్తి

60.12 మీ 4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వలె 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 హైదరాబాదు ఎవలె 8-00 లయచిత్ర 8-15 హైదరాబాదు ఎ వలె 9-15 కాంచనమాల వాటిక 9-30 హైదరాబాదు ఎ వలె 1-00 వాతావరణ మూడస ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ 840 కిలోసై

ఉ: 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని 6-55 ప్రసార తరంగిణి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 వి. ఎల్. జానకిరామ్ వీణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమం హైదరాబాద్ నుండి రిలే 1-00 పిల్లల కార్యక్రమము 1-30 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూడస ప్రసార సమాప్తి

సా: 3-00 స్థానిక వార్తలు 3-05 ప్రాంతీయ వార్తలు 3-15 సాహిత్య సంధిని 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 వార్తా వాహిని హైదరాబాద్ నుండి రిలే 8-00 ఆంధ్ర దర్శన్-పరిణత వాటిక 8-30 ఉత్తరకళలలోని శోభల ఉత్సవాలకు జవాబు 8-45 ఫిల్మ్ సంగీతము 9-00 ఆంగ్లములో వార్తలు 9 15 గ్రామస్థుల 9-30 హైదరాబాదు ఎ వలె 10-30 వాతావరణ మూడస ప్రసార సమాప్తి

ఖమ్మం హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవాలు

ఖమ్మం ఆగస్టు 12

ఈ నెల 8వ తేదీన ఖమ్మం హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవం ఆంధ్ర రాష్ట్ర పాఠశాలలో జరిగింది జిల్లా కవియితల సంఘం అధ్యక్షురాలు శ్రీ హరిలాల్ మోరి వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించారు శ్రీ మహాస్మర్ ఆర్ ఎమ్ ఉత్సవాలను ప్రారంభించారు

శ్రీయుతులు వి వి శర్మ వెంకటేశ్వరరావు నరసింహారావు తదితరులు హిందీ ప్రాధాన్యాన్ని వివరించి ప్రసంగించారు

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, B.A.E. Editor: Gora Sastri.

బెర్లిన్ సరిహద్దులలో ఉద్రిక్త పరిస్థితి

తూర్పు జర్మనీ సైనిక శకటాల తరలింపు

బెర్లిన్ ఆగస్టు 12

తూర్పు జర్మనీ సైనిక దళాలు రెండింటిని పశ్చిమ బెర్లిన్ సరిహద్దు సమీపానికి తరలించినట్టు పశ్చిమ బెర్లిన్ పోలీసులు నిన్న రాత్రి తెలిపారు

సాయుధ సైనికులుగల 11 శకటాలను రెండు మోటారుబాబులుగల శకటాలను తూర్పుజర్మనీ తరలించిందని పశ్చిమ బెర్లిన్ పోలీసులు పేర్కొన్నారు.

ఉభయ బెర్లిన్ల సరిహద్దు గోడ తొలి వార్షికోత్సవం ఇక రెండురోజులు ఉండగా పాశ్చాత్య రాజ్యాలకు సోవియెట్ యూనియన్ అందచేసిన లేఖల ఫలితంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది పశ్చిమ బెర్లిన్‌లో పాశ్చాత్య రాజ్యాల కవ్వింపు చర్యలు బాహాటికి అధికమవుతున్నవని సోవియెట్ యూనియన్ తన లేఖలో పేర్కొన్నది. నిన్న సాయంత్రం చీకట్లు ముసురుతున్న వేళలో తూర్పు జర్మనీ దళాలు పశ్చిమ బెర్లిన్ సరిహద్దులలో తరలి వచ్చి రాత్రంతా అక్కడే గడిపారు

బెర్లిన్ నగరంచుట్టూ తూర్పు జర్మనీ సేనలు ఇటీవల అధికంగా సమీకృత మౌతున్నట్టు పశ్చిమ బెర్లిన్ అధికారులు తెల్పుతున్నారు

తూర్పు బెర్లిన్‌లోకూడా తూర్పు జర్మనీ సేనలు అధికసంఖ్యలో కన్పిస్తున్నట్టు వారు పేర్కొన్నారు.

బెర్లిన్ సరిహద్దుల మూసివేత వార్షికోత్సవం సందర్భంగా కట్టుదిట్టాలు జరుగుతున్నట్టు వారు భావిస్తున్నారు.

అర్జెంటైనాలో తాత్కాలికంగా రాజీ

సైనికశాఖలో కొత్త మంత్రి నియామకం

బ్యూనోస్ ఐర్స్ ఆగస్టు 12

అర్జెంటీనా అధ్యక్షుడు జాన్ మేరియా గైడో తిరుగుబాటువర్గానికి లొంగిన జనరల్ టోరానో మోంటిరో ప్రభుత్వ అనుకూల సైనిక శాఖల మధ్య సమావేశం జరిగిన అనంతరం రిటైరైన జనరల్ జార్జి అర్జెలియా కొర్నిజోను సైనికశాఖ మంత్రిగా నియమించటంతో అర్జెంటీనా సైన్యాల్లో వ్యాపించిన సంక్షోభం తాత్కాలికంగా తొలగిపోయింది.

సలావియా నియామకంతనకు సంతృప్తి కలగలేదని తిరుగుబాటు సేనల నాయకుడు జనరల్ మోంటిరో ప్రకటించిన కొద్ది సేపటికి సంధిమాటలు కావచ్చాయి

బాలుగురోజుల పాటు అర్జెంటీనా సైన్యాల్లో ఏర్పడిన కల్లోల పరిస్థితుల మూలంగా ఇరువురు యుద్ధశాఖ మంత్రులు రాజీనామా చేయవలసి వచ్చింది. ఈ రాజీనామాలకు జనరల్ మోంటిరో ఒత్తిడే కారణం.

మాజీ మంత్రి జాన్ జాటిస్టాలోజా మాజీడిప్లోమాట్ పెరోన్ అనుయాయులైన అధికారులపైపు మొగ్గు చూపాడని మోంటిరో ఆరోపించాడు జనరల్ లోజా గతబుధవారంనాడు పదవినుంచి తప్పుకున్నాడు

తర్వాత వర్గాల్ మ్యూయంగా ఎడ్వర్డో సెనోరాన్స్ నియామకం జరిగింది. ఆయన పదవీస్వీకారం చేసిన కొద్ది సేపటికి రాజీనామా చేయవలసి వచ్చింది

సెనోరాన్స్ రాజీనామా అనంతరం అధ్యక్షుడు గైడో తిరుగు బాటు వర్గ నాయకుడు జనరల్ మోంటిరోని పిలిచి త్రివిధ సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సమావేశంలో మాజీ సైన్యాధిపతిని తొలగించి అతని స్థానంలో తనకు కానే పేరాధిపతిగా ప్రకటించుకొన్న జనరల్ మోంటిరో గైడో ప్రభుత్వ అనుకూల సైనిక నాయకులు పాల్గొన్నారు.

చర్చలు ప్రారంభం కావడానికి ముందు అధ్యక్షుడు గైడో తిరుగుబాటు సైన్యాలు సంపూర్ణంగా ఉంచాలని విజ్ఞప్తి చేశాడు

మధ్యవర్తి చర్చలు విఫలమైనవి మళ్ళీ కొంత సేపటికి చర్చలు కొనసాగింపబడ్డాయి

జనరల్ సలావియాను మంత్రిగా నియమిస్తూ అధ్యక్షుడు ప్రకటించటంతో సంధికుదిరింది. గైడో సలావియా పేరును మోంటిరో వర్గం సూచించిన పేర్ల పట్టిక నుండి ఎంపిక చేశారు.

నియామకంతో మోంటిరో తన సంతృప్తిని వెల్లడించడంతో ఉభయ పక్షాల సైన్యాలు తమతమ బ్యారెక్స్‌లకు వెళ్లిపోవడానికి ఒడంబడినవి.

బాహాటంగా యుద్ధానికి పర్యవసానాలతో స్థావరాల పేర్పాటు చేసుకొని సిద్ధంగా ఉన్న ఉభయ పక్షాలకు చెందిన 10,000 సైన్యాలు బ్యారెక్స్‌కు వెళ్లిపోవాలని సంధి కుదిరిన తర్వాత అధ్యక్షుడు కొత్తమంత్రి నియామకంతోపాటు యిచ్చిన ఆజ్ఞను శిరసావహించారు. ఈ సంధితో అర్జెంటినాలో అంతరంగిక సాయుధ సంఘర్షణ ప్రమాదం తప్పి ప్రస్తుతానికి శాంతి నెలకొన్నది.

(రాయిటర్)

నైరుతి ఆఫ్రికా సమస్య సత్వర పరిష్కారం జరగకపోతే విషమ పరిణామాలు

జనరల్ అసెంబ్లీని హెచ్చరించటానికి సమితి సంఘం నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్ ఆగస్టు 12

నైరుతి ఆఫ్రికా సమస్యను త్వరలో పరిష్కరించకపోతే రాజకీయంగా విషమ పరిణామాలు తప్పవని సమితి నైరుతి ఆఫ్రికా వ్యవహారాల పరిశీలక సంఘం జనరల్ అసెంబ్లీని హెచ్చరించటానికి నిర్ణయించింది.

స్వర్గీయ రాయ్ స్మారకనిధికి అమెరికా రాయబారి విరాళం

కలకత్తా ఆగస్టు 12

స్వర్గీయ బి. సి. రాయ్ స్మారకనిధికి విరాళంగా రు 1001 ల చెక్కును భారత దేశంలో అమెరికా రాయబారి శ్రీ గాల్ బ్రైత్ విరాళంగా ఇచ్చారు

ఈ చెక్కును ఇక్కడి అమెరికన్ దౌత్య కార్యాలయప్రతినిధి శ్రీ గార్డన్ మాట్సన్ ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్‌కు అందజేశారు. భారత దేశానికి పశ్చిమ బెంగాల్‌కు కీ॥ శే॥ రాయ్ ఏ ఆదర్శాలతో సేవచేశారో వాటిని నిలబెట్టటానికి ఈ విరాళాన్ని ఉపయోగిస్తారని ఆశిస్తున్నానని ఈ విరాళాన్ని పంపుతూ గాల్ బ్రైత్ అన్నారు.

వాషింగ్‌టన్‌లోని అంతర్జాతీయ పరిణామాల డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరుగా నియుక్తులైనందున ఈ నెల 14 వ తేదీన భారత దేశంవిడిచి వెళ్ళనున్న మాట్సన్ నిన్న ముఖ్యమంత్రి శ్రీ బి సి రాయ్‌కు కలుసుకొని వీడ్కోలు చెప్పారు. యు యస్ ఐ

నేపాల్ విమానం కూలిన ప్రాంతానికి క్యాప్టెన్ రణధ్వారాక

ఖాట్మండూ ఆగస్టు 12

తప్పిపోయిన నేపాల్ డకోటా విమానశిథిలాలు కొమ్మిది మానవశకలాలు బరాలు దొర్ పటాన్ ప్రాంతంలో కనిపించినట్టు అందిన సమాచారాన్ని ధృవపరుచుకోవడానికై క్యాప్టెన్ రవి రణధ్వా, నిన్న ఒక ఇంజను స్విస్ పిటాలస్ విమానంలో దొర్ పటాన్ వద్ద దిగారు.

కాని వాతావరణం అనుకూలంగా లేనందున విమానం కూలిపోయినట్టు చెపుతున్న స్థలంలో సరిగా దిగలేక పోయారు.

రేపు రణధ్వా సరిగా ప్రమాదం జరిగిన స్థలికి చేరగలరని తెలుస్తున్నది

ఈలోపున విమానం కూలిపోయినట్టు చూడడానికై నిన్న ఉదయం తిరిగి దొర్ పటాన్‌కు చేరుకోగలదని కూడా తెలుస్తున్నది.

(పి టి ఐ)

సంస్కృతిని రాజకీయాలతో ముడి పెట్టరాదు

ఢిల్లీ హిందీ సాహిత్య సమ్మేళనం సన్మాన సభలో రాష్ట్రపతి అభిభాషణ

న్యూఢిల్లీ ఆగస్టు 12

రాజకీయాలతో సంస్కృతిని సమ్మిశ్రితం చేయడం ప్రమాదకరమని రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నేడు ఇక్కడ హెచ్చరించారు

రాష్ట్రపతి భవనంలో ఢిల్లీ రాష్ట్ర హిందీ సాహిత్య సమ్మేళనం వారు ఆయనను సన్మానించిన సందర్భంలో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

రాజకీయాలు సంస్కృతి రెండూ వేరు వేరు విషయాలకు సంబంధించినవి.

మానవ ఆత్మకు మేధస్సుకు సంబంధించిన సమస్యలను గురించిన విషయాలలోనికి సంపూర్ణ మానవునిగా తయారు చేయటానికి స్ఫూర్తినిచ్చింది సంస్కృతి శాగా దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటానికి స్ఫూర్తినిచ్చేది రాజకీయం అనిఅన్నారు

రాజకీయంగా ఒకవ్యక్తి శక్తిసంపన్నుడై నూరుమంది మేధావులను గడగడ వణికి చివర్నటికే రాజకీయాలకన్నా సంస్కృతి ఎంతో ఉన్నతమైనది అని చెపుతూ ఇండోనేషియాలో ఒక ముస్లిం సంస్కృత ప్రొఫెసర్ గా ఉన్న విషయాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు.

మతరిత్యా ముస్లిం అయినప్పటికీ తాము సాంస్కృతికంగా భారతీయులైనవి వారికి లోబడినవిధి ఇదేనని అన్నారు.

సంస్కృతివల్ల వారు చూపిన ఉత్సాహం, జాతి, మత, భాషలకన్నా మహోత్కృష్టమైనది. భారత దేశంలో రహీమ్, కృష్ణ వంటి పేర్లతో నిమిత్తం లేకుండా పర్యేశ్వరుని మహోత్కృష్ట ఆదర్శాలను, అహింసా ధర్మాన్ని, మేధావులు రచయితలు ఒకరి తరువాత ఒకరు బోధిస్తునే వచ్చారు అని అన్నారు.

ప్రతీకారం అంటే ఏమిటో భారత సంస్కృతికి తెలియదు. చెడును మంచితో మార్చాలని మాత్రమే దానికి తెలుసు అని అన్నారు.

హిందీభాష దేశం నలుమూలలా వ్యాపిస్తుంది. సుప్రీంలో సైతం 46 వేల మంది విద్యార్థులు హిందీ భాషను స్వీకరించారు. అ మాదిరిగానే జెఎన్‌యులో కూడా హిందీని నిర్బంధభోధన భాషగా చేశారు. అని రాష్ట్రపతి అన్నారు

ఈ సమావేశోత్సవానికి కేంద్రమంత్రులు పార్లమెంటు సభ్యులు పార్లమెంటు కవులు రచయితలు హాజరైనారు (పి టి ఐ)

నెహ్రూ స్పష్టీకరణ

(1వ పేజీ తరువాయి)

ఆయన శక్తిమంతుల విషయం ప్రస్తావించారు.

ప్రతివ్యక్తికి ఐదుప్రాతిపదిక జీవనావసరాలను అందచేయాలనేది ధ్యేయంతో కృషి చేయడమే సమాజ్ ఆదర్శమని ఆయన వివరించారు.

వీటిని సాధించడమంటే పోషణలోపాన్ని నెలకొల్పడంలో మహా తర పురోగమనమని ఆయన వివరించారు

భారతసేవకసమాజ్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి యన్ మిశ్రా సమాజ్ కార్యక్రమాలపాలను సమీక్షించారు.

(పి.టి.ఐ.)

ఖమ్మంలో ఉర్దూ ముషాయిరా

ఖమ్మం ఆగస్టు 12

ఈ నెల 9వ తేదీన ఇక్కడ ఉర్దూ సాహిత్య సంఘం సమావేశం జరిగింది. వయ్యర్ ముస్తాఫా హుస్సేన్ వాతావరణ సమావేశానికి అధ్యక్షతవహించారు. ఈ సందర్భంలో ముషాయిరా కూడా ఏర్పాటు చేయబడింది

ఢాకాలో ముస్లింలీగు సమావేశం

సెప్టెంబరు 29న జరుపడానికి లీగ్ కౌన్సిల్ నిర్ణయం

ఢాకా ఆగస్టు 12

ముస్లింలీగ్ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి కొత్త అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను ఎన్నుకునేందుకు పాకిస్తాన్ ముస్లింలీగు కౌన్సిల్ సెప్టెంబరు 29వ తేదీన ఢాకాలో సమావేశమవుతారని అధికార పూర్వకంగా నిన్న ఇక్కడ ప్రకటించారు.

ముస్లింలీగు పునర్ వ్యవస్థీకరణకు సంబంధించిన సమాచారంగానీ రాష్ట్రీయ లీగు మాజీ ప్రధాన అధినేత నూరుల్ అమీన్‌ను తిరిగి తెచ్చుకునే విషయానికి సంబంధించిన వివరాలనేమీ గత కొద్ది రోజులుగా ఇక్కడ సమావేశాన్ని జరుపుతున్న పశ్చిమ పాకిస్తాన్ లీగు నాయకులు వెల్లడి చేయలేదు.

పి. టి. ఐ.

బ్రిటన్ నుండి రష్యాగూఢచారి సోల్జెన్ బహిష్కరణ

లండన్, ఆగస్టు 12

అమెరికాలో రష్యా తరపున గూఢచారి చర్యలు జరిపిన నేరంపై జైలు శిక్షను అనుభవిస్తున్న డాకరు రాబర్టు సోల్జెన్‌ను బ్రిటన్ నుండి వెళ్ళిపోవాలని నిన్న రాత్రి ఉత్తరువులు చేశారు.

కాని ఆయనను దేశంనుండి అవతలకు నంపే ఏర్పాట్లు ఇంతవరకూ చేయనట్టు తెలుస్తున్నది

ఈ బహిష్కరణ ఉత్తరువులను డాక్టరు సోల్జెన్‌కు. లండన్‌లోని బ్రిక్స్టన్ జైలులో అందచేశారు.

(పి. టి. ఐ)

ఎగువ సీలేరు వివాదం

ఆంధ్రప్రదేశ్ వాదన 1959 ఒప్పందానికి విరుద్ధమంటు

ఒరిస్సా సభ ఆరోపణ

కటక్ ఆగస్టు 12

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎగువసీలేరు మూడవదశ ప్రాజెక్టుపైన మెయిన్‌డాం 1959 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కూ ఒరిస్సాకు మధ్య కుదిరిన ఒప్పందం ఆధారంగా ఎక్కడ చవకగా నిర్మాణం చేసే వీలుందో అక్కడే కిట్టాలని నిన్నరాత్రి ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ఆమోదించిన తీర్మానం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రణాళికా సంఘానికి విజ్ఞప్తి చేశారు

గత రెండేళ్లుగా ఆనకట్ట పథకం విషయమై ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ప్రభుత్వాల మధ్య వివాదం కొనసాగుతున్నది

ఆంధ్రప్రదేశ్ గుడివాడవద్ద ఆనకట్టకట్టాలని నిర్ణయిస్తే ఒరిస్సా ఎలిమేల వద్ద కట్టాలని పేచీపెడుతున్నది ఎలిమేల గుంటిపాడకు ఎడమై ఉన్న ఉభయ ప్రభుత్వాలు సరిసమానంగా భరిస్తాయి. ఆనకట్ట నిర్మాణానంతరం తయారయ్యే రిజర్వాయరు ఆంధ్రప్రదేశ్ ఎగువసీలేరు మూడవదశ ఎలక్ట్రిసిటీ పథకానికి ఒరిస్సాలోని ఎలిమేల ఎలక్ట్రిసిటీ పథకానికి నీటి సరఫరా చేస్తుంది.

ముఖ్యమంత్రుల సమావేశం

ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సీలేరు ఆనకట్ట స్థలవివాదం విషయం చర్చించడానికి ఢిల్లీలో నేడు, రేపు సమావేశమవుతున్నారు. ప్రజాశాసనమండలి సభ్యులు శ్రీ పి. యం. ప్రతిపాదే మధ్యవర్తిత్వం వహిస్తున్నారు. వారు కూడా పైన సమావేశంలో పాల్గొంటున్నారు.

కటక్‌లో జరిగిన బహిరంగ సభలో ఆమోదించిన తీర్మానం ఆంధ్రప్రదేశ్ నిర్వహణలో ప్రాజెక్టు నిర్వాహణ సాధ్యమయ్యే విధాయకం చూడాలని ఎక్కడ తక్కువ సమయంలో నిర్మాణం పూర్తి కాగలదో అక్కడే నిర్మాణం చేయాలని కోరుతోందని అది 1959 ఒప్పందానికి విరుద్ధమని పేర్కొన్నారు.

ఒరిస్సా అసెంబ్లీ మాజీసభాపతి బహిరంగ సభకు అధ్యక్షత వహించారు.

(పి. టి. ఐ.)

ఆంగ్లభాషా బహిష్కరణ మహాసభ

వచ్చేఅక్టోబరునెలలో హైదరాబాదులో ఏర్పాటు

ఆలంపూరు ఆగస్టు 12

అఖిలభారత ఆంగ్ల భాషా బహిష్కరణ మహాసభ వచ్చే అక్టోబరులో హైదరాబాదులో జరుగుతుందని సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా నిన్న ఇక్కడ చెప్పడింరారు. (పి.టి.ఐ.)

వైయంసిఎ హాలులో వినోద ప్రదర్శనం

సికింద్రాబాదు ఆగస్టు 12

వాస్తవికతనుంచి తప్పించుకోవడానికి సంగీతం ఉపయోగపడేట్లయితే నిన్న సాయంత్రం సికింద్రాబాద్ వై. యం. సి. ఎ. హాలువద్ద హాజరైన ప్రేక్షకులు కొన్ని గంటలపాటుస్వప్న వీధులలో విహరించారనడం నిర్వివాదాంశం.

సికింద్రాబాద్ కంటోన్మెంటుసిబ్బంది రిక్రియేషన్ క్లబ్ వారు వై. యం. సి. ఎ. హాలువద్ద నిన్న వివిధ ప్రదర్శనలు జరిపారు. "హైదరాబాదు సైగల్" గా పేరుపడిన సెబాస్టియాన్ కుమారి ధాయాలత తమ. గానమధుతో ప్రేక్షకులను అలరించారు ఈ సందర్భంలో కుమారి ఆర్. వి. సరోజ కుమారి ఉషారాణి నృత్య ప్రదర్శన చేశారు. శ్రీయుతులు నిత్ భూట్ ఉల్లా ఆర్. ఎల్. మిశ్రా పశ్చాత్రాభినయం చేశారు.

శ్రీ శ్రీ రాధాగోవింద ఝూలా దర్శనము

రాజధానినగరంలో పశ్చిమగట్టుఉర్దూ మొహల్లాలో గల శ్రీచైతన్య గౌడీయ మఠములో ఈ ఆదివారం మొదలు ఈ నెల 15 వ తేదీ బుధవారం వరకు భగవాన్ శ్రీ రాధాగోవింద దేవుని డోలారోహణ జూలాదర్శనము సా॥ 7-30 నుండి రాత్రి 10-00 గంటల వరకు జరుగుతుందని శ్రీ చైతన్య గౌడీయ మఠసేవక బృందము వారు తెలియజేస్తున్నారు.

మూడవ తరగతి నుంచే ఇంగ్లీషు బోధన

గ్వర్నరీయమని అంగ్రేజీ హటావో సదస్సు తీర్మానం

అలహాబాద్ ఆగస్టు 12

ఆకాశవాణి హిందీ వార్తలలో ఇంగ్లీషు పదాలను ప్రవేశపెడుతున్న భారత ప్రభుత్వం విధానాన్ని ఇంగ్లీషు బహిష్కరణ సమావేశంలో పేడు విమర్శించారు.

ఇంగ్లీషు బహిష్కరణ సంఘం నిన్న ఏర్పాటు చేసిన యీ సమావేశం రెండు రోజులపాటు జరిగింది.

ఈ విధానం హిందీ ప్రయోజనాలపై దెబ్బతీయగలదనీ, ఇంగ్లీషును అట్టే పెట్టడం దాని లక్ష్యమనీ అందువల్ల యీ విధానాన్ని ప్రతిఘటించాలని సభలకు విజ్ఞప్తి చేస్తూ సమావేశంలో తీర్మానం ఆమోదించారు.

హిందీకి సముచితస్థానం కలిగించడానికి ఇంగ్లీషును రద్దు చేయడానికి పోరాటం జరపవలసించిగా దేశంలో విసారస్వత సాంస్కృతిక సంఘాలకు విజ్ఞప్తి చేశారుకూడా.

మూడవ తరగతినుంచి ఇంగ్లీషు బోధన ప్రవేశ పెట్టాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని మరొక తీర్మానంలో విమర్శించారు.

దేశ పరిపాలనకు కాని విజ్ఞాన సాంకేతిక రంగాల పురోభివృద్ధికాని ఇంగ్లీషుభాషా జ్ఞానం అనివార్య మైనదనుచు పరీక్షలలో ఒక్క ఇంగ్లీషులో మాత్రం తప్పనిసరి విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించాలని సమావేశంలో అభిప్రాయం ప్రకటించారు. ఇంగ్లీషు స్థానే హిందీ, ప్రాంతీయ భాషలను బోధనా భాషగా చేయాలని కోరారు.

రాజ్యాంగం లోని 348 ఆర్టికల్ సమవరించి హైకోర్టులలో ఇంగ్లీషు బాధ తొలగించాలని రాష్ట్రపతి ప్రభుత్వాలను కోరవలసిందిగా అఖిలభారత ఇంగ్లీషు బహిష్కరణ సంఘం నిన్న ఏర్పాటు చేసిన యీ సమావేశం రెండు రోజులపాటు జరిగింది.

ఈ విధానం హిందీ ప్రయోజనాలపై దెబ్బతీయగలదనీ, ఇంగ్లీషును అట్టే పెట్టడం దాని లక్ష్యమనీ అందువల్ల యీ విధానాన్ని ప్రతిఘటించాలని సభలకు విజ్ఞప్తి చేస్తూ సమావేశంలో తీర్మానం ఆమోదించారు.

హిందీకి సముచితస్థానం కలిగించడానికి ఇంగ్లీషును రద్దు చేయడానికి పోరాటం జరపవలసించిగా దేశంలో విసారస్వత సాంస్కృతిక సంఘాలకు విజ్ఞప్తి చేశారుకూడా.

మూడవ తరగతినుంచి ఇంగ్లీషు బోధన ప్రవేశ పెట్టాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని మరొక తీర్మానంలో విమర్శించారు.

దేశ పరిపాలనకు కాని విజ్ఞాన సాంకేతిక రంగాల పురోభివృద్ధికాని ఇంగ్లీషుభాషా జ్ఞానం అనివార్య మైనదనుచు పరీక్షలలో ఒక్క ఇంగ్లీషులో మాత్రం తప్పనిసరి విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించాలని సమావేశంలో అభిప్రాయం ప్రకటించారు. ఇంగ్లీషు స్థానే హిందీ, ప్రాంతీయ భాషలను బోధనా భాషగా చేయాలని కోరారు.

రాజ్యాంగం లోని 348 ఆర్టికల్ సమవరించి హైకోర్టులలో ఇంగ్లీషు బాధ తొలగించాలని తమతమ రాష్ట్ర ప్రభుత్వాలను కోరవలసిందిగా అఖిలభారత ఇంగ్లీషు బహిష్కరణ సమావేశంలో పేడు విమర్శించారు.